


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 07-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 24 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు




- 22వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ప్రారంభం
- వస్త్ర పరిశ్రమకూ ఊరట!

న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) కౌన్సిల్ 22వ సమావేశం శుక్రవారం జరిగింది. చిన్న వ్యాపారులకు ట్యాక్స్ ఫైలింగ్ విధానాన్ని సులభతరం చేయాలని కౌన్సిల్ ఏకాభిప్రాయానికి వచ్చింది. కంపోజిషన్ స్కీమ్‌ను రూ.75 లక్షల నుంచి రూ.1 కోటికి పెంచాలని నిర్ణయించింది. ఈ స్కీమ్‌లో భాగంగా వ్యాపారులు నిర్ణీత రేటు ప్రకారం పన్ను చెల్లించవలసి ఉంటుంది. 1-5 శాతం పన్ను విధించే అవకాశం ఉంది. దీని ప్రకారం వ్యాపారులు చెల్లించాలి. రిటర్నుల దాఖలును మూడు నెలలకు పెంచాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రతి నెలా రిటర్నులను ఫైల్ చేయవలసిన అవసరం ఉంది.

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన జీఎస్‌టీ కౌన్సిల్ 22వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జీఎస్‌టీ సెక్రటేరియట్ అధికారులు పాల్గొన్నారు.

## ఐసీఏఎన్‌కు 2017 నోబెల్ శాంతి బహుమతి




న్యూఢిల్లీ : ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2017కు అంతర్జాతీయ అణు నిరాయుధీకరణ సంస్థ (ఐసీఏఎన్) ఎంపికయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా అణ్వాయుధాల నిర్మూలనకు ఈ సంస్థ చేస్తున్న కృషిని నోబెల్ కమిటీ ప్రశంసిస్తూ పురస్కారాన్ని ప్రకటించింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా 2007లో ప్రారంభమైన ఈ సంస్థలో ప్రస్తుతం 101 దేశాలకు సభ్యత్వం ఉంది. అణు ఆయుధాలను నిషేధించడానికి చట్టబద్ధంగా ఏర్పడిన తొలి అంతర్జాతీయ సంస్థ ఐసీఏఎన్ అంటే ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ టు ఎబాలిష్ న్యూక్లియర్ వెపన్స్.

అణ్వాయుధాలు వాడకం వల్లే మానవ జాతికి కలిగే నష్టాన్ని వివరిస్తూ ఐసీఏఎన్ సంస్థ ప్రచారం నిర్వహిస్తున్నది. మానవ హనన ఆయుధాలను నిషేధించాలని కోరుతూ తరువాయి 2లో

## చిన్నమ్మకు పెరోల్..



- రాజకీయాల్లో పాల్గొనరాదు
- మీడియాకు ప్రకటనలివ్వొద్దు
- షరతులు వర్తిస్తాయి
- కేవలం 5 రోజులే మంజూరు

బెంగళూరు: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో బెంగుళూరు జైలులో శిక్ష అనుభవిస్తున్న చిన్నమ్మ శశికళకు పెరోల్ మంజూరైంది. అనారోగ్యంతో ఉన్న తన భర్తను చూసేందుకు తరువాయి 2లో

## విశాఖ నగరంలో అంతర్జాతీయ బ్లాక్ చైన్ బిజినెస్ కాన్ఫరెన్స్




### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నంః ఈ నెల 9, 10 తేదీలలో విశాఖ నగరంలో అంతర్జాతీయ బ్లాక్ చైన్ బిజినెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక నోవోటెల్ హోటల్ నందు నిర్వహించబడుతున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 9వ తేదీ ఉదయం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటి సలహాదారు జెఎ చౌదరిలో కలిసి కలెక్టర్ పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల్లో పటిష్టమైన భద్రతను కల్పించే బ్లాక్ చైన్ టెక్నాలజీని పలు కంపెనీలు ఉపయోగిస్తున్నాయని వివరించారు. అటువంటి సాంకేతిక పరిజ్ఞానం, ప్రోగ్రామ్‌లను అభివృద్ధి పరిచే ఫిన్‌టెక్ వేలీ గమ్యనగరంగా విశాఖ అబివృద్ధి చెందుతుందన్నారు. అటువంటి నగరంలో బ్లాక్ చైన్ బిజినెస్ కాన్ఫరెన్స్‌ను ఈ నెల 9, 10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుకు పలు ప్రముఖ సంస్థల సిఇఓలు 7వ తేదీ రాత్రికే విశాఖ నగరానికి తరువాయి 2లో

## జపాన్‌లో భూకంపం

- రెక్టార్ స్కేలుపై 6.3గా నమోదు
- ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు




టోక్యో: దక్షిణ జపాన్‌లో శుక్రవారం భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే అధికారులు వెల్లడించారు.

హోన్షులోని 77.8 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లినట్లు సమాచారం లేదు. సునామీ హెచ్చరికలను అధికారులు జారీ చేయలేదు.

ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్‌కి సమీపంలో ఈ భూప్రకంపనలు సంభవించడం గమనార్హం. 2011లో ఇక్కడ సంభవించిన భూకంపం, సునామీ ధాటికి న్యూక్లియర్ ప్లాంట్ ధ్వంసమైన విషయం తెలిసిందే.

## ఆర్నెళ్లు మినహాయింపు ఇవ్వండి : జగన్



హైదరాబాద్ : నవంబర్ 2 నుంచి పాదయాత్ర చేపట్టనున్న నేపథ్యంలో అక్రమాస్తుల కేసులో విచారణ నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని కోరారు. ప్రతి శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణ జరుగుతున్నందున దాన్నుంచి మినహాయింపు కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా, రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ప్రజా సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అక్రమాస్తుల కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాననీ, అయితే సీబీఐ కోర్టే నిర్ణయం తీసుకుంటుందని ఉన్నత న్యాయస్థానం పేర్కొందని ఆయన తెలిపారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది.

## 13వేల ఖాతాలు.. రూ.4వేల కోట్ల జమ

కేంద్ర ప్రభుత్వ వెల్లడి • డొల్ల కంపెనీలపై కఠిన చర్యలు

దిల్లీ: పెద్ద నోట్ల రద్దు తర్వాత పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు చేసిన వారికి సంబంధించిన సమాచారాన్ని 13 బ్యాంకులు అందజేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దాదాపు 5800 అనుమానాస్పద కంపెనీల నుంచి అధిక మొత్తంలో డిపాజిట్లు చేయడాన్ని బ్యాంకు అధికారులు గుర్తించారు. 5800 డొల్ల కంపెనీలకు చెందిన 13,140 బ్యాంకు ఖాతాల్లో దాదాపు రూ.4574కోట్లు డిపాజిట్ అయ్యాయి. అయితే.. వెంటనే తరువాయి 2లో




### టేకిట్-ఈజీ



ఈ కఠిన నిర్ణయాలు ఇక తట్టుకోలేనేమోనని... నాకు చాల భయంగా ఉంది డియర్ !!

## మరణశిక్ష ప్రశాంతంగా ఉండేలా ఆలోచించండి

కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు



దిల్లీ: క్రూరమైన నేరాలకు పాల్పడేవారికి విధించే అతిపెద్ద శిక్ష మరణశిక్ష. మనదేశంలో ఈ శిక్షను ఉరి వేయడం ద్వారా అమలుచేస్తారు. అయితే మరణశిక్షగా ఉరి వేసే చట్ట నియమాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇటీవల వ్యాజ్యం దాఖలైంది. దీనిపై నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా స్పందన తెలియజేయాలని సూచించింది.

మరణశిక్షల విధానాన్ని తరువాయి 2లో

# బిసి కార్పొరేషన్ రుణాల మంజూరుపై అవగాహన సదస్సు



విశాఖపట్నం : నగరంలో ఎన్ఎడి శాంతినగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారంనాడు జిల్లా బిసి మరియు ఎంబిసి సమాఖ్య సంక్షేమ సంఘం తరపున బసీలకు ప్రభుత్వం బిసి కార్పొరేషన్ మంజూరుచేసే లోన్ గురించి అధికారులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిధిగా పిజివిఆర్ నాయుడు (పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు) హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు బిసిల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టా రన్నారు. బిసి కులాలకు సొసైటీలు ఏర్పాటుచేసి పెద్దఎత్తున రుణాలు మంజూరు చేస్తున్నారన్నా రు. మరో ముఖ్య అతిధిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడ బిసిల పక్షపతి అన్నారు. రాష్ట్ర బిసి శాఖామాత్యులు కింజరాపు అచ్చెంనాయుడు కూడా బిసిలకు సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బిసి గౌరవ అధ్యక్షులు కె మల్లేశ్వరరావు, పి. గోవిందరావు, ఎన్ రవికుమార్, అర్బన్ కార్యదర్శి ఎన్ పైడిరాజు, యు. మీరా, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఎ జగన్నధం, పి. అప్పారావు, కార్పొరేషన్ ఇడి మహాలక్ష్మి, పద్మావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా... ప్రయాణం ఏలా?

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ జంక్షన్ వద్ద మరియు మండల ఆఫీసు జంక్షన్ వద్దగల రహదారి పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం ఈ రహదారి గుండా బొగ్గులారీలు తిరగటమువల్ల ఈ రహదారి అంతా పెద్దపెద్ద గుంతలగా ఏర్పడ్డాయి.

యలమంచిలి నుండి గాజువాక వెళ్ళే రహదారి సరిగ్గా మూడురోడ్ల జంక్షన్ వద్ద గుంతలగా ఏర్పడ్డాయి. వారము రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై ఏర్పడిన గోతులు పెద్దవయ్యాయి. దీంతో రాకపోకలుకు వాహనచోదకులు ఇబ్బందులను ఏదుర్కోంటున్నారు. ఒక గొయ్యను తప్పించే క్రమంలో మరోక గోయ్యలో పడతున్నారు. అరకిలో మీటరుపైగా రోడ్డు అద్వానంగా ఉంది. ద్వీచక్ర వాహనదారులు ఏమాత్రము అజాగ్రత్తగా వున్న ప్రమాదాలకు గురికావల్సిందే. అంతేకాక వాహనాలు మరమ్మత్తులుకు గురి అవుతున్నాయని వాహనచోదకులు గగ్గోలు పెడతున్నారు. ఇప్పటికైన అర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేస్తారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జగన్‌పై మంత్రి గంటా ధ్వజం



విశాఖపట్నం : ప్రతిపక్ష నాయకుడు ఒక ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నాడని మంత్రి గంటా ధ్వజమెత్తారు. గ్రేటర్ విశాఖ 24వ వార్డులో జగన్‌పై మంత్రి గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును తుపాకీతో కాల్చేయండి, ఉరితీయండి, చీపుర్లతో కొట్టండి.. అంటున్నాడని అతని మానసిక పరిస్థితి అలాగ ఉందని ఎద్దేవాచేశారు. ముఖ్మమంత్రి ఆయినట్లు కలలు కంటే... చివరకు పోలీసులు తీసుకెళ్లి విశాఖపట్నం మెంటల్ ఆసుపత్రిలో చేర్చుతారని అన్నారు. పురాణాల్లో దేవతలు మంచిపనులు చేస్తుంటే.. రాక్షసులు వచ్చి పాడుచేయడానికి ప్రయత్నించేవారు.. ప్రతిపక్ష నాయకుడు జగన్ కూడా అదే పాత్ర పోషిస్తున్నాడని మండిపడ్డారు. టిడిపికి మానిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్ అని అన్నారు. ఈ సభలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే గణేష్‌కుమార్, కేదార్ లక్ష్మి, గోడి నరసింహాచారి, బుచ్చ రాముర్డెడ్డి, పుచ్చల విజయకుమార్, జెర్రిపోతుల ప్రసాద్, చిన రెహమాన్, అల్లూరి సత్యంనారాయణరెడ్డి, బాపుఅనంద్, ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడి-పొడి చెత్త సేకరణ - విభజనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



విశాఖపట్నం: తడిపొడి చెత్త సేకరణ - విభజనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు కె.హరిబాబు పేర్కొన్నారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో తడి-పొడి చెత్త విభజన, సేకరణ కార్యక్రమం పై జరిగిన అవగాహనా సదస్సుకు ఆయన శుక్రవారం ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ విశాఖ సాధనకు, స్వచ్ఛసర్వేక్షణ్ 2018 నిబంధనలను అమలు చేయాలని కోరారు. విశాఖ దేశంలోనే మూడవ స్థానం పొందిందని, 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మరింత ఉత్తమ స్థానం పొందాలని అభిలషించారు. ప్రతి స్వచ్ఛ అంబాసిడర్, ప్రతి మహిళ స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తడి-పొడి చెత్తను వేర్వేరుగా బుట్టలలో నిల్వచేసి, పారిశుధ్యకార్మికులకు అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్.మూర్తి, అధ్యక్షతవహిస్తూ స్వచ్ఛ విశాఖ లక్ష్యాలను వివరించారు. అందరు పౌరులు సహకారంతో స్వచ్ఛత సాకారం చేయడానికి భాగాస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వచ్ఛ అంబాసిడర్స్ సమన్వయకర్త ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్, మాజీశాసనసభ్యులు యస్.ఏ.రెహమాన్ డా.పద్మశ్రీ కూటికుప్పల సుర్యారావయ, షిరీన్ రెహమాన్ సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ తదితరులు ప్రసంగించారు. అనంతరం యం.పి కె.హరిబాబు, స్వచ్ఛ అంబాసిడర్లు తడి-పొడి చెత్త విభజన కోసం ప్లాస్టిక్ డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు.

## అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



గొలుగొండ : మండలంలో శుక్రవారం కొమిర గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాలు ముద్రించిన కరపత్రాలను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో చేపట్టిన వివిధ రకాలైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లు సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొల్లు రాంబాబు, కర్రి నాయుడు, కొమిర సర్పంచ్ మంగ పాల్గొన్నారు.

# హెరిటేజ్ ద్వారా పాడి రైతులకు క్యాన్‌లు పంపిణీ



నాతవరం : నాతవరం మండలం వైబి.అగ్రహారం గ్రామంలో హెరిటేజ్ రైతు సంక్షేమ నిధి ద్వారా రైతు రైతులకు స్టీల్ క్యాన్‌లు పంపిణీ చేశారు. డెయిరీ ద్వారా సభ్యత్వం కలిగిన రైతులకు ప్రమాదం బీమా కింద రూ.2లక్షలు, సాధారణ మరణం కింద 25వేలు బీమా ఏర్పాటు చేయనున్నారు. ఎస్ఎస్‌సిలో అధిక మార్కులు సాధించిన రైతుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు సౌకర్యం కల్పించనున్నారు. పశువులు దాన్ని సబ్సిడి విధానం ద్వారా ఇవ్వడం జరుగుతుందని మేనేజర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. పశువులు దాన్ని సబ్సిడి విధానం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగప్రభు, రైతులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ యూనివర్సిటీ

## సందేహాలకు సమాధానమిచ్చిన రిజిస్ట్రార్



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సందేహాలకు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు సమాధానమిచ్చారు. దూరవిద్య బిఇడి పరీక్ష ఫలితాలు విడుదల, మూర్కుల జాబితాలు అందించాలని పెద్దసంఖ్యలో విద్యార్థుల నుంచి ఫోన్‌లు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ రెండు వారాలలో ఫలితాలు విడు దల చేస్తామన్నారు. పిహెచ్‌డి ప్రవేశాలు, పరీక్షల విభా గానికి సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులు ఫోన్‌లో అధికా రులతో సంప్రదించారు.

# నవంబర్ 7న గీతం 'వర్సిటీ స్నాతకోత్సవం

సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం 8వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది నవంబర్ 7వ తేదిన నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం ప్రాంగణంలో 2016-17 విద్యా సంవత్సరం నాటికి వివిధ యుజి, పీజీ, పీజీ డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఈ స్నాతకోత్సవంలో తమ డిగ్రీలను అందుకోవడానికి ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చునన్నారు.

ఆలస్య రుసుముతో అక్టోబర్ 23వ తేది వరకు దరఖాస్తులను స్వీకర్ణిస్తామని పేర్కొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## చిన్నమ్మకు పెరోల్..

శశికళకు 5 రోజుల పెరోల్ ఇచ్చారు. దీంతో దాదాపు ఎనిమిది నెలల తర్వాత ఆమె జైలు నుంచి బయటకు రానున్నారు. శశికళను తీసుకొచ్చేందుకు ఇప్పటికే ఆమె మేనల్లుడు దినకరన్, మద్దతుదారులు పరప్పన అగ్రహార జైలుకు చేరుకున్నారు.

శశికళ భర్త నటరాజన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవలే చెన్నైలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఆయనకు కిడ్నీ, లివర్ మార్పిడి శస్త్రచికిత్స చేశారు. తన భర్తను చూసేందుకు పెరోల్ మంజూరు చేయాలంటూ శశికళ దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తు పత్రాలు సంపూర్ణంగా లేవంటూ గత మంగళవారం ఆమె పిటిషన్‌ను జైళ్ల శాఖ కొట్టివేసింది. దీంతో సరైన పత్రాలతో మరోసారి పెరోల్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

ఈ పిటిషన్‌ను పరిశీలించిన అనంతరం ఆమెకు షరతులతో కూడిన పెరోల్ మంజూరైంది. శశికళ చెన్నైలో ఎవరినీ కలవకూడదని, తన బంధువుల ఇంటిలో మాత్రమే ఉండాలని నిబంధనలు విధించారు. ఈ సమయంలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనరాదని, మీడియాకు ప్రకటనలు చేయొద్దని పేర్కొన్నారు.

## ఐసీఏఎన్‌కు 2017 నోబెల్ శాంతి బహుమతి

సభ్య దేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. అణ్వాయుధాలను నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఓ ఉద్యమాన్ని ప్రారంభించింది. అణ్వాయుధ దేశాలన్నీ నిరాయుధీకరణకు సహకరించాలని నోబెల్ కమిటీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 15వేల అణ్వాయుధాలు ఉన్నాయని, వాటిని నిర్మూలించే దిశగా ప్రపంచ దేశాలు పనిచేయాలని నోబెల్ కమిటీ చైర్మన్ బెరిట్ రైస్ అండర్సన్ కోరారు. నోబెల్ శాంతి బహుమతిని నార్వే పార్లమెంటు అందజేస్తుంది.

## 13వేల ఖాతాలు.. రూ.4వేల కోట్ల జమ

అందులో నుంచి రూ.4,552కోట్లను విత్‌డ్రా చేసినట్లు కేంద్రం వెల్లడించింది.

ఇప్పటికే కంపెనీ ఆఫ్ రిజిస్ట్రర్ (ఆర్‌వోసీ) దాదాపు 2,09,032 డొల్ల కంపెనీల బ్యాంకు ఖాతాలను నిలిపివేసింది. ఒక కంపెనీకి అత్యధికంగా 2,134 బ్యాంకు ఖాతాలు ఉండగా.. మరికొన్నింటికి 900, 300 ఖాతాలు ఉన్నాయి. ఎక్కువ కంపెనీలకు 100కు పైగా బ్యాంకు ఖాతాలు ఉన్నాయని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ వెల్లడించింది. కొన్ని కంపెనీల బ్యాంకు ఖాతాల్లో అప్పులు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఖాతాల నుంచి కోట్లలో నగదు జమ కావడం, విత్‌డ్రా చేయడం జరిగినట్లు గుర్తించారు.

డొల్ల కంపెనీలను గుర్తించి వాటిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలోనే నోట్ల రద్దు తర్వాత ఏయే బ్యాంకుల్లో ఎక్కువ మొత్తంలో నగదు జమ అయ్యిందనే వాటికి సంబంధించిన వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖ వెలికి తీస్తోంది.

## మరణశిక్ష ప్రశాంతంగా ఉండేలా ఆలోచించండి

మార్చాలని కోరుతూ న్యాయవాది రిషి మల్హోత్రా సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్) దాఖలు చేశారు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తికి జీవించే హక్కు ఉంటుందని.. అది జైల్లో ఉన్న ఖైదీకీ వర్తిస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. ఖైదీ మరణం గౌరవప్రదంగా, బాధ తక్కువగా ఉండేలా చూడాలని కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విలక్కర్, జస్టిస్ డీవై% చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

మరణం మరింత ప్రశాంతంగా ఉండేలా శిక్షలు ఆలోచించాలని ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు సూచనలు చేసింది. ఏ వ్యక్తి బాధపడుతూ చనిపోవాలని అనుకోడు. ప్రశాంతగా మరణించాలని కోరుకుంటాడు అని ధర్మాసనం పేర్కొంది.

## విశాఖ నగరంలో అంతర్జాతీయ బ్లాక్ చైన్ బిజినెస్ కాన్ఫరెన్స్

వస్తున్నారన్నారు. వారి కోసం 8వ తేద ఉదయం 6 గంటల నుండి 10.30 గంటల వరకు గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహించబడుతుందని, తదుపరి 1030 నుండి 12గంటల వరకు బహుమతి ప్రదానం వుంటుందని తెలిపారు.

*9న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక*

ఈ నెల 9, 10 తేదీల్లో నోవోటెల్ హొటల్‌లో జరుగుతున్న బ్లాక్ చైన్ బిజినెస్ కాన్ఫరెన్స్‌కు 9వ తేదీ ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. భారత దేశంలోనే తొలిసారిగా విశాఖ నగరంలో ఈ బ్లాక్ చైన్ బిజినెస్ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటి సలహాదారు జెఎ చౌదరి మాట్లాడుతూ నేడు ప్రపంచమంతటా డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. మన రాష్టంలో 1990 లోనే ఈ గవర్నెన్స్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని వలన పాలనా వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం పెరిగిందన్నారు. అదే విధంగా ఈ విధానం వల్ల కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉంటాయన్నారు. సైబర్ నేరాలు పెరుగుతాయన్నారు. ప్రతీ ఒక్కరూ వారి వివరాలు తస్కరించబడుతున్నాయో అని భయాందోళనలుచెందే పరిస్థితి తలెత్తుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్ల బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆవిష్కరించబడిందన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆన్‌లైన్లో పటిష్టమైన సురక్షితమైన డిజిటల్ ఆర్థిక లావాదేవీలను నిర్వహించేందుకు అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. సమాచారాన్ని హాకింగ్ చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. ఇజ్రాయిల్, దుబాయ్ వంటి దేశాలలో బ్లాక్ చైన్ టెక్నాలజీ అమలులో వుందన్నారు. సైబర్ నేరాలు అన్నింటికీ ఈ టెక్నాలజీ ముగింపు పలుకుతుందని ఆయన తెలిపారు. అటువంటి సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి విశాఖపట్నం ప్రముఖ కేంద్రం కాబోతోందన్నారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్‌క్లబ్ ప్రతినిధి టిఎస్ వర్మ మాట్లాడుతూ 8వతేదీ ఉదయం 6 గంటల నుండి గోల్ఫ్ ప్రారంబమౌతుందన్నారు. పలు కంపెనీల సిఇఓలు హాజరౌతున్నట్లు తెలిపారు.

# డిసెంబర్ 9న ఏయూ పూర్వవిద్యార్థుల సమావేశం

**హాజరుకానున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సమావేశాన్ని డిసెంబర్ 9వ తేదీన నిర్వహించ నున్నట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఉదయం పూర్వవిద్యార్థుల సంఘం చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశ ఏర్పాట్లపై చర్చించారు. గ్రాండ్ ఆలుమ్ని మీట్‌కు ఏయూ పూర్వవిద్యార్థి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు హాజరవుతారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు హాజరవుతున్నారన్నారు. దేశ విదేశాలలో స్థిరపడిన ఏయూ పూర్వవిద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారన్నారు.

డిసెంబర్ 9వ తేదీ ఉదయం 6 గంటలకు విశాఖ బీచ్‌రోడ్డులో ఏయూ పూర్వవిద్యార్థుల వాక్‌థాన్ నిర్వహిస్తామన్నారు.

దీనిలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొంటారన్నారు. అనంతరం ఉదయం 10 నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు విభాగాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. మద్యాహ్నం 3 గంటల నుంచి ప్రధాన వేదికపై సమావేశం నిర్వహిస్తామన్నారు.

పూర్వవిద్యార్థుల సమావేశం నిర్వహణపై చైర్మన్ గ్రంధి మల్లి కార్జున రావు పలు సూచనలు అందించారన్నారు.

ఏర్పాట్లను ఆయనకు వివరించామన్నారు. సమావేశ నిర్వహణపై ప్రతీ సోమవారం టెలికాన్ఫరెన్స్‌లో చర్చించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఏయూఏఏ కార్యదర్శి బి.మోహన వెంకట రామ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కుమార్ రాజ, ఆచార్య పి.విజయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసు డిపాజిట్లకూ ఆధార్ తప్పనిసరి

దిల్లీ: ఇప్పటికే బ్యాంకు ఖాతాలు, ప్రభుత్వ పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా తపాలా కార్యాలయాల్లోని డిపాజిట్లకు ఆధార్ తప్పనిసరి అంటూ ఆదేశాలు జారీ చేసింది. అన్ని పోస్టాఫీసుల్లోని డిపాజిట్లకు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం, కిసాన్ వికాస్ పత్ర డిపాజిట్లకు ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది.

దీనికి సంబంధించి నాలుగు వేర్వేరు తేదీల్లో గెజిట్ నోటిఫికేషన్లను విడుదల చేసింది. దీని ప్రకారం డిపాజిటర్లు తమ ఖాతాలకు డిసెంబర్ 31, 2017లోపు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలి.

ఒకవేళ ఆధార్ నంబరు ఇంకా ఇవ్వకపోతే ఆధార్ నమోదుకు చేసుకున్న దరఖాస్తును అయినా తపాలా కార్యాలయంలో అందజేయాలని సెప్టెంబరు 29న విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది.

పలు ప్రభుత్వ పథకాలకు ఆధార్ అనుసంధానం గడువును సెప్టెంబరు 30 నుంచి డిసెంబరు 31 వరకు పెంచుతున్నట్లు గత నెల కేంద్ర ప్రకటించిన విషయం తెలిసిందే. దాదాపు 135 ప్రభుత్వ పథకాలకు ఆధార్ అనుసంధాన గడువు పెంపు వర్తిస్తుంది.

# ఏయూను అభినందించిన ఎయిర్ చీఫ్ మార్షల్

## వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు



విశాఖపట్నం : వాయుసేనతో ఆంధ్రవిశ్వ విద్యాలయం నిర్వహిస్తున్న సంయుక్త విద్య, పరిశోధన కార్యక్రమాలను ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేంద్ర సింగ్ ధనోవా అభినందించారు. ఎయిర్ ఫోర్స్‌డే వేడుకల్లో భాగంగా ఆయన తన ప్రసం గంలో ఏయూతో ఎయిర్ ఫోర్స్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రస్తుతించారు. విశ్వవిద్యా లయాన్ని సందర్శించిన తాను ఏయూ-ఎయిర్ ఫోర్స్ సంయుక్త పరిశోధన కేంద్రం ఏర్పాటుపై చర్చించామన్నారు. ఇప్పటికే ఏయూతో తొమ్మిది ఎంఓయూలు చేసుకోవడం జరిగిందని తన ప్రసంగలో ధనోవా తెలిపారు. ఎయిర్ ఫోర్స్ సిబ్బందికి ఉన్నత విద్యను అందించడంలో ఏయూ చూపుతున్న చొరవను ధనోవా తన ప్రసంగంలో అభినందించారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, ఏయూ డిఫెన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్‌లు తెలిపారు.



35వవార్డు శాంతి యూత్ కల్చరల్ అసోసిమేషన్ ఆధ్వర్యంలో దేవి ఉత్సవాల సందర్భముగా శనివారం అన్నదానము జరిగింది. దీనికి ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సనపల చంద్ర మౌళి పాల్గొని అన్నదానము ప్రారంభించారు మరియు వార్డు అధ్యక్షులు కటమురి సతీష్, మాజీ కార్పరేటర్ సేనాపతి అప్పారావు, అసోసియేషన్ ప్రెసిడెంట్, సలీమ్, సభ్యులు, చందు, సాయి, భాను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 3వేల మందికి అన్నదానము జరిగినది.

### గాజువాకలో ప్రముఖ సినీనటి

# నివేద థామస్ హల్‌చల్



-విశాఖ అంటే ప్రాణం -ఏ పాత్రలోనైన నటిస్తాను

-సినీనటి నివేద థామస్

గాజువాక: నిన్ను కోరే, జై లవ కుశ చిత్రాలలో నటించి ప్రేక్షకులను మెప్పించిన ప్రముఖ సినీనటి నివేద తామస్ కొత్తగాజువాకలో హల్‌హల్ చేసింది. శుక్రవారం కొత్తగాజువాకలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీషాపింగ్ మాల్‌ను ఆమె ప్రారంభించడానికి విచ్చేసిన సంధర్భంగా ప్రేక్షకులు, అభిమానులు ఆమెపై పూల వర్షం కురిపించారు. ప్రారంభోత్సవనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ విశాఖనగరంమన్న, విశాఖ ప్రజలన్న తనకు ప్రాణమని అన్నారు. ఎందుకంటే తన మొదటి చిత్రం నిన్నుకోరే చిత్రం నిర్మాణమంతా విశాఖలోనే జరిగిందని, ఆచిత్రాన్ని దిగ్విజయంగా ప్రదర్శించడం వలన తదుపరి చిత్రాలలో మంచి అవకాశాలు వస్తున్నాయని, దీనికి కారణం విశాఖ ప్రజల ఆదరణేనని అన్నారు. తనకు డ్రీంరోల్ అంటూ ఏదీ లేదని తనకు ఏ పాత్రలోనైనా నటించే అవకాశం వస్తే తప్పకుండా నటిస్తానని అన్నారు. తనకు ఒక్క టాలీవుడ్‌లోనే కాకుండా మిగిలిన చిత్రపరిశ్రమలలో కూడా అవకాశాలొస్తున్నాయని, అయితే ఇప్పటివరకు ఏ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోలేదని తెలిపారు. అన్నిపాత్రలలో ప్రేక్షకులని మెప్పించి, ప్రేక్షక హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతానని తెలిపారు. ఇప్పటిలాగే తనను ప్రేక్షులు ఆదరించాలని, మరింత ఆదరణ చూపాలని, ఇంతటి స్థాయికి ఎదిగినందకు కారణమైన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలని సినీనటి నివేద తామస్ పేర్కొన్నారు.

### సింహగిరీశుని దర్శించుకున్న


# ఇండియన్ ఆయిల్ జిఎం



సింహచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఢిల్లీ డాక్టర్ అజిత్ పాఠక్, సెక్రటరీ జనరల్ నివేదిత బెనర్జీ తదితరులు దర్శించుకున్నారు. తొలుత వీరిక్ ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎంవికె ఆచార్యులు పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ఆయన కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. తరువాత వేదనదాల నడుమ బేడా చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తరువాత సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు.

# తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదు

### పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రమేష్



పరవాడ : పరవాడ మండలము గౌతు లచ్చన్న నగర్ జంక్షన్ వద్ద పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ శుక్రవారము ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదని వాహనదార్లకు హెచ్చరించారు. వాహనదార్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనదార్లు నడిపే వాహనాలుకు సిబుక్ , లైసెన్స్ సరిగ్గా ఉన్నాయో లేవో అని క్షుణ్ణంగా పరిశీలించారు. లేని వారి మీద కేసులు నమోదు చేశారు. త్రిబుల్ రైడింగ్ చేసిన వాళ్ళ మీద, తాగి వాహనాలు నడిపిన వారి మీద,హెల్మెట్ ధరించలేని వారి మీద కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌తో పాటు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు అభినందన

యలమంచిలి రూరల్ : హాకీ క్రీడలో యలమంచిలి క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఆర్‌వి. అప్పారావు అన్నారు. అండర్ 17 విభాగంలో పాల్గన్న టి.వరహాలరావు, వి.జ్యోతికుమార్, బాలికల విభాగంలో ఎన్ఎన్.రమ్యలను ఆయన అభినందించారు. కఠోర సాధన చేసి యల మంచిలికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారన్నారు. కడప స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణకు టి.వరహాలరావు ఎంపికయినట్లు తెలిపారు. పిఆటి బషీరుద్దీన్, చంద్రశేఖర్ ఉన్నారు.

# కళలకు నిలయం ఆంధ్రవిశ్వవిద్యాలయం




సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వరరావు

విశాఖపట్నం : అన్ని కళలకు నిలయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సంగీత విభాగం, రినైసెన్స్ యూనివర్సల్ సంయుక్తంగా నిర్వహించిన ప్రభాత సంగీత జాతీయ వర్క్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హిందూ సంస్కృతి ఎంతో పురాతనమైనదన్నారు. హిందూ ధర్మం సార్వత్రిక సత్యంగా నిలుస్తుందన్నారు. మతం, దైవం గురించి చెప్పకుండా ప్రజల జీవన విధానాన్ని తెలియజేస్తుందన్నారు. ఒకే దైవాన్ని ఏరూపంలోనైనా ఆరాధించవచ్చునన్నారు. ఇటువంటి కార్యక్రమాలను యువతరం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.గాయత్రి దేవి మాట్లాడుతూ ఉన్నత సంస్కృతులు భారతీయుల సొంతమన్నారు. సంగీత, సాహిత్యాలు సరస్వతి దేవి నుంచి ఉద్భవించాయన్నారు. అనందకర అనుభూతిని పంచేదే సంగీతమన్నారు.రినైసెన్స్ యూనివర్సల్ కార్యదర్శి ఆచార్య భవేశానంద మాట్లాడుతూ ప్రభాత సంగీతాన్ని విశ్వవిద్యాలయాలలో అధ్య యనం చేయడం జరుగుతోందన్నారు. భక్తి,నవ్య మానవతా వాదం, సేవ అనే మూడు అంశాలు దీనిలో ఉన్నాయన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంతో నిరంతరం ఇటువంటి కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నారాయణ పాండా, సంగీత విభాగాధిపతి ఆచార్య సరస్వతి విద్యార్థి, విభాగ ఆచార్యులు మండపాక శారద, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# అరకు లోయలో భారీ వర్షం



అరకులోయ: అరకులోయలో రెండు రోజులు భారీ వర్షం కురిసింది. పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఉదయం 6గంటల నుండి ఒకే ధాటిగా మధ్యాహ్నం సుమారు 4 గంటల వరకు ఏకధాటిగా భారీ వర్షం పడింది. పట్టణంలోని రహదారి గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు కానరాక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం కురిసిన వర్షం వలన మురుగుకాలువలు నిండి రహ దారులపై ప్రవహించాయి. పట్టణంలోని కోడిగెడ్డ తడక వర్షం నీరు నిలిచిపోవడంతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.

# 53వ వార్డులో ఇంటింటికీ తెదేపా



గాజువాక: జీవీయంసీ 53వ వార్డులో తెదేపా శ్రేణుల ఆద్వర్యంలో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్ళి తెదేపా అమలు చేస్తున్న కార్యక్రమాలను, సంక్షేమ పథకాల తీరునుఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. లబ్దిదారులందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాటి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసు కోవా లని కోరారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తెదేపా పనిచేస్తుందని తెలిపారు.

అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా మహిళా ఉపాధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, తెదేపా నాయకులు బొండా జగన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న ఏయూ పూర్వవిద్యార్థుల సమావేశం

## హాజరుకానున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు


ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సమావేశాన్ని డిసెంబర్ 9వ తేదీన నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఉదయం పూర్వవిద్యార్థుల సంఘం చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశ ఏర్పాట్లపై చర్చించారు. గ్రాండ్ ఆలుమ్మి మీట్‌కు ఏయూ పూర్వవిద్యార్థి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు హాజరవుతారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు హాజరవుతున్నారన్నారు. దేశ విదేశాలలో స్థిరపడిన ఏయూ పూర్వవిద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారన్నారు.

డిసెంబర్ 9వ తేదీ ఉదయం 6 గంటలకు విశాఖ బీచ్‌రోడ్డులో ఏయూ పూర్వవిద్యార్థుల వాక్‌థాన్ నిర్వహిస్తామన్నారు.దీనిలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొంటారన్నారు. అనంతరం ఉదయం 10 నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు విభాగాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. మద్యాహ్నం 3 గంటల నుంచి ప్రధాన వేదికపై సమావేశం నిర్వహిస్తామన్నారు.

పూర్వవిద్యార్థుల సమావేశం నిర్వహణపై చైర్మన్ గ్రంధి మల్లి కార్జున రావు పలు సూచనలు అందించారన్నారు. ఏర్పాట్లను ఆయనకు వివరించామన్నారు. సమావేశ నిర్వహణపై ప్రతీ సోమవారం టెలికాన్ఫరెన్స్‌లో చర్చించడం జరుగుతోందన్నారు.


కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఏయూఏఏ కార్యదర్శి బి.మోహన వెంకట రామ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కుమార్ రాజా, ఆచార్య పి.విజయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం



అచ్యుతాపురం: పేదల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని యలమంచిలి ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం చీమలాపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ టిడిపి కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ గ్రామంలో ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజల సమస్యలు తీర్చటానికే ఇంటింటికీ వస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మెన్ దూలి రంగనాయకులు, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ మామిడి శివ అప్పారావు, టిడిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు, దర్మిరెడ్డి సన్యాసిరావు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





వరల్డ్ ఫిలిం ఫెస్టివల్ బ్రాండ్ అంబాసిడర్ మరియు జ్యూరీ మెంబెర్ అయిన ప్రముఖ బాలీవుడ్ నటి, మిస్ సౌత్ ఇండియా 2008, మిస్ ఆసియ 2013 అయిన ఇప్సితపతి శుక్రవారం భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షులు ఎం. నాగేంద్ర సమక్షంలో భార తీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గొ గ్రీన్ మూమెంట్, సపోర్ట్ అఫ్ కాన్సర్ పేషెంట్స్ లాంటి ఎన్నో సేవా కార్యక్రమా లలో పాల్గొన్న తనకు ప్రధాన మంత్రి చేపట్టిన స్వచ్ఛ్ భారత్, మహిళల కొరకు ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన లాంటి ఎన్నో ప్రజా రంజక పథకాలకు ఆకర్షితు రాలయి భారతీయ జనతా పార్టీలో చేరినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు కేశవ కాంత్, ప్రోటోకాల్ సభ్యులు గంట సత్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ మోర్చ ఉపాధ్యక్షులు ఆల్బర్ట్ , నగర కార్యదర్శి దీపిక, నటీమణి పూజపతి తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ యూనివర్సిటీ

### సందేహాలకు సమాధానమిచ్చిన రిజిస్ట్రార్

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సందేహాలకు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు సమాధానమిచ్చారు. దూరవిద్య బిఇడి పరీక్ష ఫలితాలు విడుదల, మూర్కుల జాబితాలు అందించాలని పెద్దసంఖ్యలో విద్యార్థుల నుంచి ఫోన్‌లు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ రెండు వారాలలో ఫలితాలు విడుదల చేస్తామన్నారు. పిహెచ్‌డి ప్రవేశాలు, పరీక్షల విభాగానికి సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులు ఫోన్‌లో అధికారులతో సంప్రదించారు.

కార్యక్రమంలో డీన్ ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, డి.పుల్లారావు, చంద్రమౌళి, దూరవిద్య సంచాలకులు ఆచార్య బి.మోహిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సెయింట్ జాన్స్ పారిస్ స్కూల్ సెలబ్రేషన్స్

విశాఖపట్నం: పాత పోస్టాఫీసు సమీపంలో గల సెయింట్ జాన్స్ పారిస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ సంబరాలకు సన్నద్ధమవుతుంది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సత్కార కార్యక్రమాల నిర్వహణతో పాటు సావనీర్‌ని విడుదల చేసునందుకు సమాయత్తమవుతున్నారు. స్కూల్ సెలబ్రేషన్స్ పురస్కరించుకుని శుక్రవారం స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సెక్రటరీ విజయ్‌ప్రధాన్, ఇన్‌ఛార్జి రెవ.జాన్ అగస్టీన్‌లు మాట్లాడుతూ 1978లో ప్రారంభమైన ఈ స్కూల్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. ఇప్పటికి 1475 మంది విద్యార్ధులతో విజయవంతంగా నడుస్తున్న తమ స్కూల్ అన్నీ పరీక్షలలో సత్ఫలితాలు సాధిస్తూ వస్తుందని అన్నారు. ఈ స్కూల్‌లో చదివిన ఎంతో మంది నేడు అత్యున్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. స్కూల్ ఏర్పాటు చేసి 50 ఏళ్ళు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు సెషన్స్‌లో ఈ సంబరాలు జరుగుతాయని అన్నారు.

ఈ సందర్భంగా 25మంది పూర్వ అధ్యాపకులను, 8మంది పూర్వ పాస్టర్లను, ఏడుగురు పాస్టొ కమిటీ సభ్యులు అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ విలేకర్ల సమావేశంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.అరుణ, సెలబ్రేషన్స్ కమిటీ కన్వీనర్ బెత్సి విలియం పాల్గొని మాట్లాడారు.

# విజయభాను

## సంపాదకీయం

### పునరాలోచించాలి

నల్లడబ్బును వెలికితీసే పేర ఎలాంటి కసరత్తు లేకుండానే పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ నిర్ణయాల తర్వాత జనం ఎదుర్కొన్న కష్టాలు, కన్నీళ్లు వాస్తవాన్ని చూపాయి. ఈ పరిస్థితుల్లోంచే బీజేపీలో అంతర్గతంగా రగులుతున్న అసమ్మతి యశ్వంత్ సిన్హా, అరుణ్‌శౌరీ రూపంలో బహిర్గతమైంది. ఒకరకంగా మోదీ ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్షాల విమర్శలకన్నా, సొంతపార్టీ అసమ్మతి సెగలే మోదీ మాటల్లో మెత కతనాన్ని తీసుకువచ్చాయి. ఇప్పటికైనా మోదీ రాజకీయ, ఆర్థిక విధానాల అమలులో పునరాలోచనలకు బీజం పడటం ఆహ్వానించదగినది. మూడేండ్ల పాలనా అనుభవమో, ఇంటా బయటా ఎదురవుతున్న విమర్శనాస్త్రాలో ఏమో గానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీలో మార్పు కనిపిస్తున్నది. పాలనాపగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఎదురే లేదన్నట్లుగా తనదైన శైలిలో పాలనా విధాన నిర్ణయాల్లో దూకుడుగా వ్యవహరించారు. కానీ మోదీ మొదటిసారి ఎవరి విమర్శలనైనా స్వీకరిస్తామనటం ఆహ్వానించదగ్గ పరిణామం. ఆయనలో వచ్చిన మార్పునకు ఇది సంకేతం. ఢిల్లీలో జరిగిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) 50వ వార్షికోత్సవాల ప్రారంభ వేడుకను వేదికగా చేసుకొని చేసిన సుదీర్ఘ ప్రసంగంలో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. ప్రజాకర్షక విధానాల తో ప్రశంసలు పొందడం కన్నా సంస్థాగత సంస్కరణలు తీసుకురావటానికి ప్రాధాన్యమిస్తామన్నారు. మందగించిన జీడీపీ వృద్ధిరేటుపై ప్రతిపక్షాలతో పాటు, బీజేపీ పాతకాపుల నుంచి ఎదురవుతున్న విమర్శలను నిరాశావాదుల మాటలని తిప్పికొడుతూనే, విమర్శలు ఎంతటివై నా స్వీకరిస్తామన్నారు. వాటితో అవసరమైనచోట మార్పులు చేసుకుంటామని తెలుపడం మంచి పరిణామం. అయితే తన సంస్కరణల బాట కొనసాగుతుంది అన్నారు. తాత్కాలిక అవరోధాలను చూసి బెంబేలెత్తాల్సిన అవసరం లేదని ప్రధాని భరోసా ఇస్తున్నారు. తగ్గిన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటును పెంచేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవటానికి సంశయించబోమన్నారు. గత రెండు త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధిరేటు 5.7గా నమోదైంది. దీన్నే పెద్ద వినాశనంగా చెబుతున్న వారు పది శాతం ఉన్న ద్రవ్యోల్బణాన్ని 2.5 శాతానికి తగ్గించాం. కానీ దాన్ని చూడటానికి నిరాకరిస్తున్నారని విమర్శించారు. రానున్నరోజుల్లో క్రమంగా ఆశించినస్థాయిలో వృద్ధిరే టు చేరుకుంటుందని అన్నారు. దీనికోసం అవసరమైతే ఎలాంటి కఠిన నిర్ణయాలకైనా వెనుకాడబోమని వివరణ ఇచ్చారు. మోదీ సహజశైలికి భిన్నంగా ఉన్న ఈ వివరణల వెనుక పెద్ద కారణమే ఉన్నది. మోదీ ఎన్నికల సందర్భంలో చెప్పిన విదేశాల్లో మూలుగుతున్న నల్లడబ్బును వెనక్కి తెస్తామన్న మాట ఆచరణ సాధ్యం కాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పునకు శ్రీకారం చుట్టి దేశాన్ని ఆర్థికాభివృద్ధికి జవం, జీవంగా మారుతాయన్న పెద్దనోట్ల రద్దు, వస్తుసేవలపన్ను విధానం (జీఎస్టీ) ఆశించిన ఫలితాలు రాలేదు. కానీ జనానికి కష్టాలే మిగిల్చాయన్నది సత్యం. ఈ నేపథ్యంలోంచే జీఎస్టీ అమలులో చిన్న, మధ్య తరహా కంపెనీలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించాల్సిందిగా జీఎస్టీ మండలిని కోరారు. జీఎస్టీలో ఉన్న లోపాలన్నింటినీ సరిదిద్దుతామనడం ముదావహం. ఎనభైయవ దశకంలో రెండు పార్లమెంటు సీట్లకే పరిమితమైన బీజేపీని ఎల్‌కే అద్వానీ రథయాత్ర పేరుతో, రామజన్మభూమి అంశంతో నిర్ణయాత్మకశక్తిగా మార్చారు. వాజపేయికి ఉన్న వ్యక్తిగత పలుకుబడి, త్యాగశీలత, కార్యదక్షత ఆయన్ను సంకీర్ణప్రభుత్వాధినేతగా చేసినా అది మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఈ నేపథ్యంలో ఏనాటికైనా బీజేపీ తన సొంత కాళ్లపై నిలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే కాలం వస్తుందా అన్న సందేహం ఉండేది. ఈ తరుణంలో ఎవరూ ఊహించని రీతిలో బీజేపీకి ఢిల్లీ పీఠాన్ని అందించిన ఘనత మోదీకి దక్కింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ దేశ రాజకీయాలను ప్రభావితం చేశారు. అంతేకాదు బీజేపీలోనూ ఎదురులేని నేతగా ఎదిగివచ్చారు. ఈ క్రమంలో బీజేపీలో అద్వానీ, యశ్వంత్‌సిన్హా, అరుణ్‌శౌరీ లాంటి పాతతరం నాయకత్వాన్ని పూర్తిగా పక్క కుపెట్టే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ తనదైన దూకుడుతో అభివృద్ధి విధానంతో ఎంతపేరు సంపాదించుకున్నారో, ఆ రాష్ట్రంలో జరిగిన మత కలహాలతో నూ వివాదాస్పదమయ్యారు. చివరికి అదే దూకుడు ఆయనకు బలంగా మారింది. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రధానిగా తనదైన ముద్రతో విధాన నిర్ణయాలు తీసుకున్నారు. స్వాతంత్ర్యానంతర ఆధునిక భారతాన్ని రూపుదిద్దటంలో తనదైన పాత్ర వహించిన ప్రణాళికా సం ఘాన్ని రద్దు చేయడం మొదటిది.

## కూలిపోయిన భారత సైనిక హెలికాప్టర్...



న్యూఢిల్లీ: భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన ఓ ట్రైనీ హెలికాప్టర్ అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ వద్ద కూలిపోయింది. పైలెట్లకు శిక్షణ ఇస్తున్న సందర్భంగా జరిగిన ఈ దుర్ఘటనలో మొత్తం ఐదురుగు వ్యక్తులు మరణించినట్టు చెబుతున్నారు. మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం సమయంలో హెలికాప్టర్‌లో ఏడు గురు ప్రయాణిస్తుండగా... అందులో ఐదుగురు సైనికాధికారులు, ఇద్దరు జవాన్లు ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు ఎయిర్ మెయింటెనెన్స్ మిషన్ నిర్వహిస్తుండగా హెలికాప్టర్ కూలిపోయింది. ఇండో-చైనా సరిహద్దుల్లోని తవాంగ్ వద్ద ప్రమాదం జరిగినట్టు సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు హుటాహుటిన అక్కడికి తరలి వెళ్లాయి. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తు న్నారు.

దీనిపై ఇప్పటికే విచారణకు ఆదేశించినట్టు ఐఏఎఫ్ వెల్లడించింది. గత వారం హైదరాబాద్ లోని కీసర వద్ద ఓ ట్రైనీ ఐఏఎఫ్ విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే.

## గవర్నర్‌గా పురోహిత్ ప్రమాణస్వీకారం



చెన్నై : తమిళనాడు గవర్నర్‌గా బన్వరిలాల్ పురోహిత్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ పురోహిత్ చేత గవర్నర్‌గా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్య మంత్రి పళనిస్వామి, ఆయన మంత్రివర్గ సహచరులు, ప్రతిపక్షనేత స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు తమిళనాడు ఇన్‌ఛార్జ్ గవర్నర్‌గా పనిచేయగా.. ఆయన స్థానంలో కేంద్రం తమిళనాడుకు పురోహిత్‌ను నియమించింది.

## దేవాలయాలకు దళిత పూజారులు


తిరువనంతపురం : కేరళ ట్రావన్‌కోర్ దేవస్వామ్ బోర్డు (టీడీబీ) ఆధ్వర్యంలోని దేవాలయాల్లో దళిత పూజారులు నియమితులు కాబోతున్నారు. 36 మంది బ్రాహ్మణేతరులను పూజారులుగా నియమించాలని కేరళ దేవస్వామ్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిఫారసు చేసింది. వీరిలో ఆరుగురు దళితులు ఉన్నారు. పూజారులుగా దళితులను నియమించాలని సిఫారసు చేయడం ఇదే తొలిసారి. పార్ట్ టైమ్ పూజారుల నియామకంకోసం రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించినట్లు బోర్డు ప్రకటించింది.

దేవస్వామ్ మంత్రి కడకంపల్లి రామచంద్రన్ మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో అవినీతికి తావుండరాదని, రిజర్వేషన్ నిబంధనలు, ప్రతిభ ఆధారంగా నియామకాలు జరగాలని తెలిపారు.

మొత్తం 62 మంది పూజారుల నియామకానికి బోర్డు సిఫారసు చేసింది. వీరిలో 26 మంది అగ్ర కులస్థులు ఉన్నారు.

బోర్డు ఆధ్వర్యంలో 1,248 దేవాలయాలు ఉన్నాయి. వీటిలో అయ్యప్పస్వామి దేవాలయం ఒకటి.

## అదే జరిగితే మమ్మల్ని ఎవరూ ఆపలేరు... అమెరికాలో పాక్ మంత్రి..




వాషింగ్టన్: భారత్‌పై పాకిస్తాన్ మరోసారి బెదిరింపుల పర్వానికి దిగింది. తమ దేశంలోని అణు స్థావరాలపై సర్జికల్ దాడులు చేయాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఖవాజా మహ్మద్ అసిఫ్ హెచ్చరించారు. సర్జికల్ దాడులు జరిగితే పాకిస్తాన్‌ను ఆపడం ఎవరితరం కాదని పేర్కొన్నారు. ఈ మేరకు పాకిస్తాన్ ప్రముఖ పత్రిక డాన్ ఓ కథనం ప్రచురించింది.

వాషింగ్టన్‌లోని అమెరికా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీస్ వేదికగా అసిఫ్ ప్రసంగిస్తూ... పాకిస్తాన్ అణుస్థావరాలపై సర్జికల్ దాడులు చేస్తామని భారత ఎయిర్ చీఫ్ అంటున్నారు. అదే జరిగితే... మమ్మల్ని అడ్డుకోవడం ఎవరితరం కాదు. నేను ఇంతకు మించి అమర్యాదగా మాట్లాడితే బాగుండదు... అని చెప్పుకొచ్చారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత జఠిలం చేసేవిధంగా భారత నాయకులు మాట్లాడవద్దంటూ విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల అధికారిక పర్యటన కోసం అసిఫ్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు.

భారత్‌పై దాడిచేసేందుకు తమ వద్ద అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయన్న పాకిస్తాన్ వ్యాఖ్యలపై గురవారం భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా స్పందించిన సంగతి తెలిసిందే. మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. సరిహద్దు పొడవునా శత్రు స్థావరాలను గుర్తించి, గురిపెట్టి, దాడిచేయగల సత్తా భారత వైమానిక దళానికి ఉంది.. అని పేర్కొన్నారు.

## పుడమి తల్లికి పున్నమి హారతి!

**'సీగి' ఉత్సవ జోరు**

హుబ్బళ్లి : సమృద్ధిగా పంటలు పండాలని భూదేవిని ప్రార్థిస్తూ సీగి పౌర్ణమిని ఘనంగా రైతులు నిర్వహించారు. పొలాలన్నీ రైతులతో సందడిగా కనిపించాయి. సింగారించిన ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లలో ఉదయాన్నే పొలాలకు చేరిన రైతులు అక్కడే వివిధ భక్ష్యాలను సిద్ధంచేసి ఆత్మీయులు, సన్నిహితులతో కలిసి భోజనం చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పొద్దుతిరుగుడు, జొన్న, మిరప, ఉల్లి తదితర పంటలతో పొలాలు కళకళ లాడుతున్నాయి. ఈ కారణంగా రైతులు పండుగను మరింత ఘనంగా ఆచరించారు.

## కవి సమయం

### దేవుని గుడిలో దివ్వెలు

కర్షకుడా - కర్షకుడా ఏకంకండి
ఏకమై యీ దేశాన్ని పాలించండి ॥కర్ష॥
పగలనక - రాత్రనక - ఎండనక - వాననక,
కొండలు - గుట్టలు పిండిగజేసి
బీడులు గాడులు ఏకం చేసి
సాగును సేసా ఓరన్నా
నాగలి పట్టే రైతన్న ॥కర్ష॥
నీరక్తపు బిందువులే, చెమటగా మారింది
ఆవిరైపోయింది - వర్షములా కురిసింది
బీటులైన భూమిన్నైన, వాడిపోయే సెల్లన్నైన
వర్షాలు కురిసినావి, వరిసేళ్లు పండినాయి
భూమాత మనపైన కరుణించింది
ధనలక్ష్మీ మన యింట వెలిసిల్లింది
పండుగలు వచ్చినాయి - బంధువులు వచ్చినారు
కొడుకులు కోడళ్లతోనూ - కూతుళ్ల అల్లుళ్లతోను
పిల్లా పాపలతోను చక్కనైన ఇల్లాలితో
హాయి హాయి గున్నావు ఓరన్నా- నీ స్వేచ్ఛకు
ఎదురులేదు రైతన్నా ॥కర్ష॥
వీధి వీధి జానపదలు - హరికథలు- బుర్రకథలు
సాములు గరిడీలు - బాజాలు భజంత్రీలు
ఇంటింటను శుభం పలుకు బసవుని మెడలో గంటలు
ప్రకృతిమాత నిలయమైన చల్లన్నైన పల్లెటూళ్లు
దేశానికి తిండిపెట్టే త్యాగధనులు రైతన్నలు
దేశమంతా వెలుగునిచ్చే దేవుని గుడిలో దివ్వెలు
రైతన్నలు దేవుని గుడిలో దివ్వెలు ॥కర్ష॥

...కవితా రచన
కొయ్య హరిహరరెడ్డి

## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : విదియ రా.9.16; అశ్విని రా.8.19; సా.వ.4.27ల 6.00 తె.వ.5.28ల

శనివారం 07-10-2017

**మేషం** : ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తిగా సాగుతాయి. సతీసమేతంగా ఒక పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు.ఊహించని సంఘటనలు జరుగును. ఆప్తిమిత్రులతో విరోధాలు, ప్రయాణాలయందు ఇక్కట్లు, ఆరోగ్యవిషయమై జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం చేస్తారు. **వృషభం** : చేయి వృత్తి వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం బాగుండును. కొంత ఉపశాంతి కలుగుతుంది. లావాదేవీలు అనుకూలించును. బంధుమిత్రులతో ఇష్టాగోష్ఠి. **మిథునం** : నూతన వ్యవహారాలు లభిస్తాయి. క్లిష్ట సమస్యలనుంచి పరిష్కారం కలుగును. నూతన పరిచయాలు పెరుగును. ఆదాయం బాగుంటుంది. స్పెక్యులేషన్ అనుకూలం, తీర్థయాత్రలు చేయిదురు. **కర్కాటకం** : కట్టడాల అక్ర మాల నిర్మాణంలో సమస్య లను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. సినిమా, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలలో చురు కుగా పాల్గొంటారు. విందులలో పరిమితి పాటిం చండి. **సింహం** : కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. పాత మిత్రుల కలయిక సంతృప్తి నిస్తుంది. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభదాయకం. **కన్య** : బంధువుల ఆకస్మిక రాక ఇబ్బందిని కలిగిస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. రాజకీయాలలో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. **తుల** : ఎటువంటి సమస్యలనైనా ధీటుగా ఎదుర్కొంటారు. స్త్రీల వాక్ చాతుర్యంనకు, తెలివితేటలకు మంచి గుర్తింపు, రాణంపు లభిస్తుంది. మీ చిన్నారుల కోసం నూతన పథకాలు వేసి జయం పొంద గలుగుతారు. **వృశ్చికం** : స్త్రీలు విందు, వినోదాలలో చురుకుగా వ్యవ హరించి పలువురిని ఆకట్టుకుంటారు. ఇతరులకు వాహనం ఇవ్వడం వల్ల ఇబ్బం దులు ఎదుర్కోక తప్పదు. సోదరీ సోదరులతో ఏకీభవించలేకపోతారు. **ధనుస్సు** : సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఖర్చులు అదుపు కోకపోగా మరింత ధన వ్యయం అవుతుంది. ప్రయా ణాలలో నూతన వ్యక్తుల పరిచయం మీ కెంతో సంతృప్తినిస్తుంది. మిత్రులపై ఉంచిన నమ్మకం వమ్ము అయ్యే ఆస్కారం ఉంది. దంపతుల మధ్య అవగాహనా లోపం. **మకరం** : పెంపుడు జంతువుల గురించి ఆందోళన చెందుతారు. స్త్రీలకు అలంకరణలు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. దూర ప్రయాణాలలో వస్తువులపట్ల మెళుకువ, ఏకాగ్రత అవసరం. **కుంభం** : ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు తాత్కాలికమేనని గమనించి శ్రమించండి అనుకున్నది సాధిస్తారు. ముఖ్యుల రాకపోకలు, ఊహించని ఖర్చులు ఎదుర్కోక తప్పదు. వివాహ, రుణ యత్నాలు అనుకూలించగలవు. **మీనం** :వ్యాపార లావాదేవీలు అనుకూలత. ఆర్థి కంగా బాగుంటుంది. పనులయందు కొన్ని ఇబ్బందు లుండును. అధికారులు వత్తిడి, శత్రుమూలకంగా భయాందోళన, కుటుంబ వ్యక్తులతో విరోధం, దుబారా ఖర్చులు, అకాల భోజనం, నిద్ర ఇబ్బంది కలుగును.



## ధర్మో రక్షతి రక్షితః

ధర్మబద్ధంగా నడచుకోవడం అంత సులువూ కాదు... అంత కష్టమూ కాదు అనిపిస్తుంది. ముందు ధర్మ సూక్ష్మాలు అవగాహన చేసుకుని, వాటిని వీలైనంత ఆచరించడానికి ప్రయత్నిస్తే ఈ రోజుల్లో కూడా తగినంత ధర్మ చింతనతో సుఖంగా జీవించవచ్చు. అందుకు ముందుగా మన ఇంద్రియాల్ని అదుపులో ఉంచుకోడానికి నిత్యం ప్రయత్నిస్తుం డటమే.

**మండల దీక్ష రహస్యం:**

మానవ శరీరానికి ఒక వింత ప్రవృత్తి ఉంది. మన శరీరానికి, మనసుకీ ఏది అలవాటు చేయాలన్నా 41రోజులు పడుతుంది. అలాగే ఏ అలవాటు మాను కోవాలన్నా అంతే కాలవ్యవధి పడుతుంది. ఈ కోణంలో ఋషులు ఏర్పరచినవే దీక్షలు. యజ్ఞ, యాగాది క్రతువుల్లో కూడా 40 రోజుల పాటు దీక్ష వహించి 41వ రోజున కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసేవారు. రామాయణ, మహాభారతాది పురా ణాల్లో కూడా మనకి ఈ విషయమే కనబడుతుంది. నేడు కొందరు ఆచరిస్తున్న దీక్షల వెనుక ఉన్న అంతరార్థం కూడా ఇదే. నాలుగు ఋతువుల్లో, నాలుగు కాలాలపాటు, నాలుగు దశల్లో ధర్మం కొనసాగుతూ వుంటుంది కనుకనే, ధర్మానికి నాలుగు పాదాలుగా అభివర్ణించారు. అంతేకాని, ధర్మం చతుష్పాద జంతువు మాత్రం కాదు.

**ధర్మమే మనలను కాపాడుతుంది:**

ధర్మో రక్షతి రక్షితః అన్న ఆర్యోక్తిలో ఎంతో సత్యం ఉంది. ధర్మాన్ని మనం అనుసరిస్తూ, దానిని రక్షణ చేస్తున్నంత వరకూ ఆ ధర్మమే మనల్ని అన్ని వేళలా సంరక్షిస్తూ వుంటుంది. ధర్మపరుడైన ధర్మరాజు ఎన్ని అడ్డంకులు వచ్చినా తన ధర్మాన్ని తాను ఆచరిస్తూ ఉండటం వల్లనే, సాక్షాత్ మహావిష్ణువు శ్రీకృష్ణుడై భారత యుద్ధంలో ఆయన పక్షాన నిలబడి విజయాన్ని కట్టబెట్టాడు. ఎన్నో సందర్భాలలో ఆదుకున్నాడు. దైవం మానుష రూపేణ అని కూడా శాస్త్ర వచనం. మనం కష్టాలో ఉన్నా ధర్మబద్ధంగా ఉండి, ఆ భగవంతుని శరణు కోరితే, తక్షణ సహాయాన్ని ఏదో ఒక రూపంలో తప్పకుండా అందిస్తాడు. అందుకు దుష్టాంతాలు మనకి నిజ జీవితంలో ఎన్నో జరిగే ఉంటాయి. అసలు శ్రేయస్సుని కోరే ప్రతి వ్యక్తీ ధర్మాన్ని ఆచరించాలం టాడు గీతాచార్యుడు. శాస్త్రా ల్లో ధర్మం గురించి వివరిం చ బడింది. ఆధ్యాత్మిక శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించు కుంటే, ధర్మాన్ని ఆచరిం చడం మరింత సులువ వుతుంది.

సమగ్ర ధర్మాన్ని పాటించడం వీలులేనపుడు కనీస ధర్మాన్నైనా ఆచరించాలి. పూర్తిగా ధర్మాన్ని విస్మరించడం మంచిది కాదంటారు విజ్ఞులు, కులధర్మం, వృత్తిధర్మం, మనోధర్మం, క్రియాధర్మం, సామాజిక ధర్మం మొదలైనవన్నీ ఆచరణ యోగ్యమైన ధర్మాలే. ఇదే విషయం భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ స్వల్పప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ అంటాడు. ధర్మం కొంచెం ఆచరించినా అది మహాభయం నుంచి కాపాడుతుంది. అదే విధంగా భగవంతుని ఆరాధించడంలో కూడా భగవంతుడు సూక్ష్మ ధర్మాన్ని వివరిం చాడు. ఆరాధించడంలో ఆడంబరంకంటే భక్తి ప్రధానం. శక్తి కొలది అంటే పత్రం, పుష్పం, ఫలం, తోయం (నీరు) పరిపూర్ణ భక్తితో సమర్పించినా స్వీకరిస్తానని అన్నాడు. అదీకాక ఎవరికి నిర్దేశించిన ధర్మాన్ని వారు పాటించడం ఉత్తమం. ఉదాహరణకి 7వ తరగతి పరీక్ష రాయవలసిన విద్యార్థి 10 తరగతి పరీక్ష రాస్తే మార్కులు పడవు. ఆ పరీక్షలో ఉత్తీర్ణుడు కాడు. అతని పరీక్షని అతనే రాయాలి. అందుకే పరధర్మాన్ని పాటిద్దామనుకుంటే చిక్కులు తప్పవు.

### సంకీర్తన




## జాతీయ స్థాయి హాకీకి యలమంచిలి విద్యార్థులు

యలమంచిలి రూరల్ : జాతీయ హాకీ స్కూల్ గేమ్స్ పోటీలకు యలమంచిలి విద్యార్థులు ఎంపికైనట్లు స్థానిక హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు త్రినాధ్ తెలిపారు. గత నెల 28 నుంచి 30 వరకు నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 హాకీ టోర్నీలో విశాఖ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి మంత్రి నారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో అద్భుతంగా రాణించడంతో జట్టులోని క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఎంపికైన వారిలో ఎస్.సునీల్‌కుమార్(సెయింట్ మేరీస్ స్కూల్, టి.వరహాలరావు(జెడ్పీ హైస్కూల్ కోర్టుపేట), బాలికల జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎల్.కృపా, ఎ.సాయి సంధ్య, విశాఖకు చెందిన బివి.వెంకటరమణలు ఉన్నట్టు చెప్పారు. వీరిలో నలుగురు ఎలమంచిలికి చెందిన వారే కావడం విశేషం. విద్యార్థులను మేనేజర్ గోపినాథ్, కె.శేషసాయిరామ్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీలో శాటిలైట్ ఇమేజ్ ద్వారా జిఐఎస్ సర్వే

నర్సీపట్నం : శాటిలైట్ ఇమేజ్ మున్సిపాలిటీలో జిఐఎస్ సర్వే చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అన్నారు. ఈ జిఐఎస్ సర్వే ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సేవలను అందించుట సాధ్యమౌతుందన్నారు. భవనాల వాడుక స్వభావము, వివరములు సేకరించి శాటిలైట్ ఇమేజ్ ద్వారా ప్రత్యేక భౌగోళిక పటమును తయారు చేసి సంక్షిప్తి పరచ బడునన్నారు. అదే విధంగా ఈ జిఐఎస్ సర్వే ద్వారా భవన నిర్మాణములు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల సమాచారం, తాగునీటి సరఫరా సమాచారం, పైపులైనుల వివరములు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సెల్‌ఫోన్ టవర్స్, ట్రాన్స్‌పార్మర్ల వివరాలు, మార్కెట్లు, సినిమా హాళ్లు, పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు వివరాలు సేకరణ, శాస్త్రీయ పద్ధతిలో ప్రత్యేక గుర్తింపు నెంబరులు కేటాయించుటకు సమగ్ర అభివృద్ధి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం వారు కేటాయించిన అనంత్‌టెక్నాలజిస్ సంస్థ నుండి ఎన్యుమరేటర్స్ సర్వే వివరాలు నిమిత్తం మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి కావలసిన ఆధార్, ఇంటి డోర్ నెంబరు, ఆస్తి పన్ను అసెస్మెంట్ నెం, నీటి పన్ను అసెస్మెంట్ నెం, ఎలక్ట్రిసిటీ నెంబరు, బిల్డింగ్ పర్మిషన్ నెంబరు, మొబైల్, ఇమెయిల్ ఇడిని వంటి వివరాలు అందజేసి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### మండల టీడీపీ అధ్యక్షుడు శేషుకుమార్



మాకవరపాలెం ; మాకవరపాలెం మండలంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు టిడిపి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందుతున్నాయని మండల టిడిపి అధ్యక్షులు రుత్తల శేషుకుమార్ అన్నారు. మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెంలో శుక్రవారం ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వ హించిన టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శేషు కుమార్ మాట్లాడుతూ చంద్రన్న భీమా, ఎన్టీఆర్ భరోసా ఫించను పథకం, చంద్రన్న బాట తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పోతల అప్పలనాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు పోతల రాంబాబు, లచ్చన్నపాలెం సర్పంచి పోతల రత్నం, వైస్ ఎంపీపీ వబ్బలరెడ్డి వెంకటరమణ(గోవింద), కొండల అగ్రహారం ఎంపీటీసీ సుర్ల గౌరీశంకర్‌రావు, మాజీ ఎంపీటీసీ బొడ్డు దేముడు, పీఎసియస్ డైరెక్టర్ నిద్దర శ్రీనువాసరావు, గవిరెడ్డి వెంకునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోల్లో మూలుగుతున్న కిరోసిన్

మాడుగుల : రేషన్ డిపోల్లో కిరోసిన్ నిల్వలు వ్యర్థంగా పడిఉన్నాయి. ప్రభుత్వం గత నాలుగు నెల్లగా రేషన్ డిపోల్లో బియ్యం మినహ మిగతా వస్తువుల పంపిణిని నిలుపుదల చేసారు. నాటి నుండి డిపోల్లో మిలిగిపోయిన కిరోసిన్, పంచాదారను సివిల్ సప్లే అధికారులు వెనక్కి తీసుకోకపోవడంతో అయా రెషన్‌డిపోల్లో ఈ కిరోసిన్, పంచదార నిల్వలు వ్యర్ధగా పడిఉన్నాయి.

రేషన్ డిపోల్లో డ్రమ్ములతో నిల్వ ఉన్న ఈకిరోసిన్‌ను అవసరమైన లబ్ధిదారులకు పంపిణి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈవిషయమై మాడుగుల సివిల్‌సప్లే అధికారి లారెన్స్ ను సంప్రదించగా రేషన్ డిపోల్లో మిగిలి పోయిన కిరోసిన్‌ను గురించి ఉన్నతాధికారులుకు తెలియజేసా మన్నారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే మరలా కిరోసిన్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు.



డిపోల్లో డ్రమ్ములో నిల్వ ఉన్న కిరోసిన్

## రోడ్డు ఇలా...ప్రయాణం ఎలా?

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ సబ్‌స్టేషన్ జంక్షన్ వద్ద మరియు మండల ఆఫీసు జంక్షన్ వద్ద గల రహదారి పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం ఈ రహదారి గుండా బొగ్గు లారీలు తిరగటము వల్ల ఈ రహదారి అంతా పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడ్డాయి. యలమంచిలి నుండి గాజువాక వెళ్ళే రహదారి సరిగ్గా మూడురోడ్లజంక్షన్ వద్ద గుంతలగా ఏర్పడ్డాయి. వారము రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై ఏర్పడిన గోతులు పెద్దవయ్యాయి. దీంతో రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక గొయ్యను తప్పించే క్రమంలో మరొక గొయ్యలో పడతున్నారు. అర కిలోమీటరు పైగా రోడ్డు అధ్వానంగా ఉంది. ద్విచక్ర వాహనదారులు ఏమాత్రము అజాగ్రత్తగా వున్న ప్రమాదాలకు గురికావల్సిందే.

అంతేకాక వాహనాలు మర మ్మత్తులుకు గురి అవుతున్నాయని వాహనచోదకులు గగ్గోలు పెడతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేస్తారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పరవాడ: పరవాడ మండల తాణాం గ్రామంలో వున్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీపై వేరోక చోటుకు వెళ్ళారు.

వీరికి గురువారము పరవాడ జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాధరావు మరియు ఆహార భద్రత సలహా మండల సభ్యులు పైల సన్యాసిరాజు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు విశేష ప్రజా ఆదరణ

విశాఖపట్నం: ముస్లిం ప్రజాదర్బార్‌కు విశేష ప్రజా ఆదరణ లభిస్తోందని వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. విశాఖ దక్షిణం, 23వవార్డు, జామీయా మజీదు ఎదురుగా శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. దీనికి విశేష స్పందన వచ్చింది. పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలిపారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు కావాలని పలువురు ముస్లీంలు కోరారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే అందజేస్తామని తెలిపారు.



అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి దశల వారీగా గృహాలు అందజేస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. పేద ముస్లింల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా దర్బార్‌లో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి, కేదారి లక్ష్మి, చిన రెహమాన్, డొకర రమణ, రహీంతుల్లా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సిబ్బంది ఫిర్యాదుపై విచారణ

రావికమతం : ఫైర్ సిబ్బంది జీతాల కోసం ఆందోళన చెందవద్దని చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని జిల్లా సహాయ ఫైర్ ఆఫీసర్ ఎన్.సురేంద్ర ఆనంద్ అన్నారు. రావికమతం ఫైర్ స్టేషన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది ఏడు నెలలుగా జీతాలు రాకపోవడంతో సిబ్బంది మొత్తంలేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పరిశీలనకు వచ్చిన ఆయన ముందుగా రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి ఎప్పటి నుంచి జీతాలు రావలసి ఉందన్నారు. సిబ్బంది నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అయితే కాంట్రాక్టర్ గడువు డిసెంబరు నెలతో పూర్తి అవుతుందని, తమకు జీతాలు రావనే భయంతో ఫిర్యాదు చేశామన్నారు. కాంట్రాక్టర్ గడువు మారినా జీతాలకు ఎటువంటి ఇబ్బంది పడవద్దని, అతని డిపాజిట్ నుంచి అయినా చెల్లించే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పరిసరాలను పరిశీలించారు. అయితే అక్కడ చాలా వరకు పరికరాలు సరిగా పని చేయడం లేదని సిబ్బంది తెలిపారు. జిల్లాలో బాగా పని చేస్తున్న ఫైర్ సిబ్బందిని గుర్తించి వారిని నాగపూర్, హైదరాబాద్, ఒరిస్సాలకు పంపించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. పెద్ద ప్రమాదాలు సంభవించి నప్పుడు ఈ సిబ్బందిని అక్కడకు పంపిస్తామన్నారు.



ఫైర్ సిబ్బందిని విచారిస్తున్న జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి

## ఉరకగెడ్డ దాటలేక గ్రామస్తుల అవస్థలు



ఉరకగెడ్డను డాటడానికి అవస్థలు పడుతున్నా గ్రామస్తులు

మాడుగుల: మండలంలోని దొర్ల గోడివాడ గ్రామం వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న ఉరకగెడ్డను దాటలేక నానా అవస్థలు పడుతున్నామని శీరా కొండబాబు, గొకాడ అప్పలనాయుడు, గెమ్మలి పెద్దిరాజు, బర్లనాగరాజు తదితరులు అవేదన వ్యక్తం చేసారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షలకు ఉరక గెడ్డ ఉదృతంగా ప్రవహిచ్చుండంతో ఈగెడ్డకు అవతల గ్రామస్తులకు రాకపోకలు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఐదేళ్ల క్రితం ఉరకగెడ్డ పై గోట్టాలతో వంతెన నిర్మించి నప్పటికి భారీ వర్షాలకు వంతెన నిర్మించిన ఏడాదికే కోట్టుకు పోయింది. వంతెన కోట్టుకు పోవడంతో గత నాలుగేళ్లుగా వర్షాకాలంలో ఉరకగెడ్డ దాటడానికి నానా అవస్థలు పడుతున్నామన్ని పోలంపనులకు, పశుల మేతకు, విద్యార్థులు పాఠశాలకు రాకపోకలకు వీలు లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైన అధికారు, ప్రజాప్రతినిధులు స్పందించి ఉరకగెడ్డపై వంతెన నిర్మించి తమకు రాకపోకలకు అవకాశం కల్పించాలని కొత్తవలస, గోప్పురు, తాడి వలస, రాయపాలెం, కొండ్లపాడు, వెలంపాడు గిరిజన గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### వర్షం కారణంగా

## ఆర్మీ రిక్రూట్‌మెంట్ తాత్కాలికంగా వాయిదా

- రెండు రోజుల్లో మళ్లీ రిక్రూట్‌మెంట్ ప్రారంభమయ్యే అవకాశం
- ట్రాక్ పునరుద్ధరణకు ముమ్మరంగా ప్రయత్నాలు : జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం : భారీ వర్షం కారణంగా రాజీవ్ స్టేడియంలో పరుగుపందెం కోసం వేసిన ట్రాక్ దెబ్బతిని బురదమయం కావడంతో శుక్రవారం నుండి జరగాల్సిన ఆర్మీ ఎంపికలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తెలిపారు. ట్రాక్ ను పునరుద్ధరించేందుకు జిల్లా యంత్రాంగం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోందని రెండు రోజుల్లోనే మళ్లీ ఆర్మీ ఎంపికలు ప్రారంభించేందుకు అవకాశం వుందన్నారు. వర్షాల కారణంగా శుక్రవారం నిలిచిపోయిన జనరల్ డ్యూటీ సైనికుల ఎంపిక ప్రక్రియను, శని, ఆదివారాల్లో జరగాల్సిన ఎంపికలను మిగిలిన రోజుల్లో చేపట్టే అవకాశం వుందన్నారు. వర్షం కారణంగా దెబ్బతిన్న రాజీవ్ స్టేడియంలోని రన్నింగ్ ట్రాక్‌ను కలెక్టర్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. ట్రాక్ పునరుద్ధరణపై జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, సెట్విజ్ సి.ఇ.ఓ. మునుకోటి సత్యనారాయణ, డి.ఎస్.డి.ఓ. ఎన్.సూర్యారావులతో చర్చించారు. యీ సందరభేగా మాట్లాడుతూ ఆర్మీ ఎంపికలను అక్టోబరు 9వ తేదీ నుండే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఆర్మీ అధికారులతో కలసి శనివారం ఉదయం మరోసారి ట్రాక్‌ను పరిశీలించాక రిక్రూట్‌మెంట్ ప్రారంభించే తేదీలను ప్రకటిస్తామన్నారు. ఆర్మీ ఎంపికలు ఎట్టి పరిస్థితుల్లో రద్దయ్యే అవకాశం లేదని, తాత్కాలికంగా మాత్రమే వాయిదా పడ్డాయన్నారు. ఆర్మీ ఎంపికలకోసం వచ్చిన అభ్యర్థులంతా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 17వ తేదీ వరకు ర్యాలీ జరిగే అవకాశం వున్నందున ఈ రోజుల్లోనే జనరల్ డ్యూటీ అభ్యర్థుల ఎంపిక చేపట్టి పూర్తిచేస్తారని తెలిపారు.

## ఏయూ ఇంజనీరింగ్ కోర్సులకు ఎన్‌బిఏ గుర్తింపు

- ఆరేళ్ల కాలానికి వర్తింపు
- వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న పలు కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడియేషన్(ఎన్‌బిఏ) గుర్తింపు సాధించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు అధికారికంగా ఏయూకు అందాయి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ మెరైన్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ కోర్సులకు ఎన్‌బిఏ గుర్తింపు లభించింది.

నాలుగు కోర్సులకు ఆరేళ్ల కాలానికి ఈ గుర్తింపును అందిస్తూ ఉత్వర్వులను ఎన్‌బిఏ వెలువరించింది. ఈ సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని ఉత్వర్వులను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు నుంచి శుక్రవారం సాయంత్రం స్వీకరించారు.

అనంతరం వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తూ బోధన జరపాలన్నారు.

ఎన్‌బిఏ గుర్తింపును నిలుపు కుంటూ ముందుకు సాగాలన్నారు.



వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు నుంచి ఉత్తర్వులను స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్

## ప్రమాదకరంగా మారిన తారురోడ్లు

మాడుగుల : మండలంలోని మాడుగుల ఘాటీరోడ్డు సెంటర్ నుండి కింతలి వరకు ఉన్న తారురోడ్డు భారీగా శిధిలమై పెద్ద పెద్ద గోతులతో నిండి ఉంది. దీంతో తారు రోడ్డుపై ప్రయాణం నరక ప్రాయంగా మారిందిని ప్రయాణీకులు, గ్రామాస్తులు వాపోతున్నారు.గత ఆరునెల్లగా తారురోడ్డు శిధిలమైనప్పటికి సంబందిత అధికారులు స్పందిం చకపోవడం శోచనీయంమన్నారు. ఈతారురోడ్డుపై గ్రానైట్ లారీలు పరిమితికి మించి గ్రానైట్ రాళ్లును తరలించడం వల్ల రోడ్డు శిధిల మౌతుందని, అందువల్ల గ్రానైట్ నిర్వాహకులైనా ఈరోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని ఈప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



జంపెన వద్ద తారురోడ్డుకు గోతులు పడిన దృశ్యం

# సమగ్ర సస్య రక్షణతోనే తెగులు నివారణ

తాళ్లరేవు : సమగ్రమైన సస్యరక్షణ చర్యలతోనే వరిలోని తెగులను నివారించ వచ్చునని పెద్దాపురం రైతు శిక్షణా అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని పోలేకూరు పంచాయతీ కార్యాలయంలో వరిసాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై జరిగిన శిక్షణా సదస్సు సర్పంచ్ మొండి హరిచిన్నారావు అధ్యక్షతన జరిగింది.

దమ్ము సమయంలో పటాష్ వాడటం వలన వరి పంటకు యాంటీబైటెక్‌ల పని చేస్తుందన్నారు. వాతావరణంలో ఉక్కపోత ఉండటంవలన తేమ 90 శాతం ఉండటంతో పాడ తెగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వరిసాగులో సేంద్రియ ఎరువు, వరం కంపోస్టుల ను అధికంగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎ. సిరి, విస్తర్ణాధికారి ఎన్ పట్టాభిరామారావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు నిమ్మ కాయల సత్యన్నారాయణ మూర్తి, రైతులు బట్రాజు వీరభద్రరావు, దడాల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న తగరపువలసలో చిట్టివలస జ్యూట్ మిల్ సమస్యలపై సదస్సు




భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయని ఈ సమస్యలపై ఈ నెల 9న సదస్సు నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నా మని ఎసిపి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంఠుభుక్త రామానాయుడు ముఖ్య అధ్యక్షులుగా మరియు లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాశ్ మద్ధతుతో ఈ జ్యూట్ మిల్ కార్మికుల సమస్యల పిరిష్కారం కోసం పోరాటం చేస్తామని అన్నారు.

ఇందులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లు బాబూరావు, ఎస్. అప్పలనాయుడు, కెఎస్ఎన్ మూర్తి, ఎసిపి పార్టీ అధ్యక్షురాలు కె. సునీత, అధికారి ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగంలో ఎస్సీలకు ప్రొత్సాహం

తాళ్లరేవు : ఆక్వాసాగులో ఎస్సీలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎ. కోటీశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆక్వా సాగు చేస్తున్న ఎస్సీ రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని పోలేకూరు భూ భాగంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 29 చెరువులను 2002లో ఎస్సీ లబ్ధిదారులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ చెరువు లు వినియోగంలోకి లేకుండా పోయాయన్నారు. చెరువులను తిరిగి ప్రారంభించాలని రైతులు సూచించారు. ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాలు ఇచ్చినట్లు తెలిపారు. 2002 నుండి 2017 వరకు చెరువులు నిరుపయోగంగా మారాయన్నారు. చెరువుల అభివృద్ధికి ఎకరానికి రూ. 5 లక్షలు పెట్టుబడి ఇస్తామన్నారు. 10 శాతం లబ్ధిదారుని వాటా 90 శాతం ప్రభుత్వం వాటా ఉంటుం దన్నారు. మహ్మాత్మాగాంధీ జాతీయ ఉపాధీ హామీ పథకం ద్వారా రెండున్నర లక్షలతో చెరువు తవ్విస్తామన్నారు.

ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, సంగాడి అగ్గిరాముడు, పి. నాగేంద్రరావు, ఎన్. ఈశ్వరరావు, జె. అర్జునరావు, డి. సత్యనారాయణ, చెల్లి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

శరీర విభిన్న ప్రతిభావంతులుకు మోటారు సైకిళ్లు, వీల్‌ఛైర్స్ కొరకు

# 16లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఆలమూరు : శారీరక విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న పెట్రోలు మోటారు సైకిలు, బ్యాటరీపై నడిచే వీల్‌ఛైర్స్ పొందడానికి యీ నెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మండల పరిధిలో వున్న శారీరక విభిన్న ప్రతిభావంతులైన వారు సంబంధిత మార్గదర్శకాలు ప్రకారం www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదుచేసుకొని హార్డ్ కాపీని జిల్లా సహాయ సంచాలకులు, జిల్లా మేనేజరు, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయక సంస్థ, కాకినాడ వారికి సమర్పించవలెనని ఆమె వివరించారు.

# చోద్యం వీఆర్వీ నాగమణి విధుల నుంచి తొలగింపు

గొలుగొండ : చోద్యం వీఆర్వీగా పని చేస్తున్న కొరుప్రోలు నాగమణిని విధుల నుంచి తొలగించినట్లుగా జిల్లా అధికారుల నుండి ఉత్తర్వులు వచ్చాయని ఏపిఒ సుప్రియ తెలిపారు. గత నెలలో జరిగిన సామాజిక తనిఖీల్లో ఆమె స్థానికంగా లేనివారికి మస్తర్లు వేసి సొమ్ము విత్‌డ్రా చేసినట్లుగా లబ్ధిదారులు స్థానిక ఎంపిటిసి నాతిరెడ్డి అప్పలనాయుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై సామాజిక తనిఖీల కమిటీ విచారణ జరిపి మండల ప్రజావేదికలో 18వేల రికవరీ రావడంతో ఆమెను విధుల నుంచి తొలగించినట్లుగా ఉత్తర్వులు వచ్చాయని ఏపిఒ సుప్రియ తెలిపారు.

# విష జ్వరాలతో వణుకుతున్న ప్రజలు

## -అధికారుల అవగాహన లోపంపై తీవ్ర విమర్శలు

పెదపూడి : పెదపూడి మండల గ్రామాల్లో వ్యాధులు విజృంభిస్తున్నాయి మలేరియా టైపాయిడ్ బాధపడుతున్న రోగుల సంఖ్య రోజు రోజుకి గణనీయంగా పెరుగుతుంది సకాలంలో సరైన వైద్యం అందక భాదితులు విలవిలలాడుతున్నారు ఒక ప్రక్క ఎండ వేడి పెరుగుతూ వాతావరణంలో మార్పులు రావడంతో కాలానుగుణంగా వ్యాపించే జ్వరాలు చుట్టుముడుతున్నాయని ప్రజలు తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు ప్రతీ ఆసుపత్రిలోని 80నుంచి 100మందికి పైగా కామెర్లు, విష జ్వరాలతో భాదగపడుతున్నారు కామెర్లు వ్యాధి కూడా విపరీతంగా పెరిగుపోతుంది ప్రతీ పిహెచ్ సి పరిధిలో ప్రతీ గ్రామంలోనూ విష జ్వర బాధితులున్నారు దీనికి తోడు ముఖ్యంగా కరకుదురు, ధోమడ,పెదపూడి,రామేశ్వరం, అచ్యుతపురం,గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ మరీ దుర్భరంగా ఉంటుందని చిన్నపాటి వర్షానికి డ్రైనేజీలు నిండిపోయిరోడ్లపైకి పొంగి పార్లడంతో పరిస్థితి మరీ విషమంగా ఉంటుందని పట్టించుకోవాలిసిన గ్రామ పంచాయతీ సెక్రెటరీలు,సర్పెంచులు, పారిశుధ్య అధికారులు దీనిపై ఏ విధమైన చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు తమ ఆవేదనను తెలుపుతున్నారు అంతే కాకుండా ఎక్కడి చెత్త అక్కడే ఉండటం వలన ప్రజలు మలేరియా టైపాయిడ్ లను వ్యాప్తి చేసే దోమల లార్వాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు తమ భాదనువెళ్లబుచ్చుకుంటున్నారు ఇప్పటికైనా ఆయా గ్రామల పంచాయతీ సెక్రెటరీలు, సర్పెంచులు, పారిశుధ్య అధికారులు, పిహెచ్ సి అధికారులు, స్పందించి అవగాహన కార్యక్రమాలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు



భీమునిపట్నం : మండలం మంగమూరిపేట జిల్లాపరిషత్ హైస్కూల్‌లో భీమిలి, విశాఖపట్నం నందు పదవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి తరువాత గల విద్యా ఉపాధి అవకాశాలు గురించి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఈతకోట వెంకట రత్నం వివరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలోనే లక్ష్యాలను ఎంపికచేసుకొని అందుకు అనుగుణంగా చదువుకోవాలన్నారు. పదవ తరగతి తరువాత గల విద్యావకాశాలైన ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్ మొదలగువాటి గురించి వివరించారు. అలాగే పారా మిలటరీలలో జాయన్ అవడానికి కావలసిన అర్హతలను వివరించారు. ప్రతిభ కలిగి చదువుకోవాలని కోరుకునే విద్యార్థులకు ప్రభుత్వపరంగా సహాయపడు పలు పథకాలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ సిబ్బంది సంబంధిత స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ




ఆలమూరు : రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన యువ ఐఏఎస్ అధికారి సాయికాంత్ వర్మ తొలిసారిగా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాండ్ రెవిన్యూ కలెక్షన్, కోర్టు కేసులు, 144 సెక్షన్, ఆన్‌లైన్ పిటీషన్ పరిస్థితులు తదితర రెవిన్యూ రికార్డులను పరిశీలించి తహశీల్దార్ కె.పద్మావతిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కార్యాలయం ప్రాంగణంలో వున్న అన్నిశాఖల కార్యాలయ భవనాలను పరిశీలించారు. నూతన సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మను ఎంపిడిఓ నాతి బుజ్జి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్.రమేష్ కుమార్, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, ఏపిఓ ఎ.వి.రామారావు, ఏపిఎమ్ ఎమ్. సాంబశివరావులు మర్యాదపూర్వకంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ఆర్.ఐ. సయ్యద్‌హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ కె.ప్రసాదరావు, జూనియర్ అసిస్టెంట్ యమున, విఆర్వోలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

# పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో

## 12 రోజల పాటు ఎన్‌సిసిస్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు - 2017





పెద్దాపురం : ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ కాకినాడ ఆధ్వర్యంలో ఈ నెల 5 తేదీ నుండి 16వ తీదీ వరకు పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయం వేదికగా 12 రోజల పాటు స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు - 2017 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రూప్ కమాండర్ కల్నల్ ఎన్ సి ఎస్ నాయుడు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం స్థానిక నవోదయ విద్యాలయంలో మీదియా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి క్యాంపు వివరాలను, లక్ష్యాలను వివరించారు.

ఈ క్యాంపులో దేశంలోని 29 రాష్ట్రాలు, 7 కేంద్ర ప్రాంతాలలో గల 17 ఎన్‌సిసి డైరెక్టరేట్ల నుంచి ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన 300 మంది సీనియర్ క్యాడెట్‌లు పాల్గొనున్నారని చెప్పారు. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక సంప్రదాయాలపై క్యాడెట్‌లకు అవగాహన కల్పించి దేశ సమైక్యత, సమగ్రతను పెంపొందించడమే ఈ క్యాంపు ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ శిబిరం ఎన్‌సిసి, డైరెక్టరేట్, (ఎపి మరియు తెలంగాణ) ఆధ్వర్యంలో ఎన్‌సిసి గ్రూపు కాకినాడ ద్వారా నిర్వహిస్తారని చెప్పారు. ఫిజికల్ శిక్షణ, యోగా, వ్యక్తిగత పోటీలు, బృంద అంశాలు, విజ్ఞాన పర్యటనలు, మోటివేషన్‌లు, ఉపన్యాసాలు, సామాజిక సేవ, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్, స్వచ్ఛ అభియాన్ తదితర అంశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే క్యాడిట్‌లకు ఒక రోజు నేవీషిప్‌లో బంగాళాఖాతంలో పర్యాటక ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 11వ తేదీన జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పెద్దాపురంలో ర్యాలీని ఏర్పాటుచేశామని తెలిపారు.

ఈ సమావేశానికి ముందు ఎన్‌సిసి క్యాంపును కల్నల్ నాయుడు ప్రారంభించి అనంతరం ఎన్‌సిసి క్యాడెట్‌లను ఉద్దేశించి ఎన్‌సిసి ప్రాముఖ్యతను దేశ సమగ్రతను, దేశభక్తిని గురించి ప్రసంగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్యాంపు డిప్యూటి కమాండెంట్ కర్నల్ నివేష్ ఎ. సాల్వి, ఎన్‌సిసి అధికారులు, నవోదయ ప్రిన్సిపాల్ మునిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్‌గా ప్రసాదరావు

ఆలమూరు : ఆలమూరు తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా కె. ప్రసాదరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. కూనవరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఈయనను ఆలమూరు తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ స్థానంలోకి బదిలీచేసారు.

# పేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలి


యానాం : ఏళ్ళ తరబడి యానాంలో నివాసం ఉంటున్న అతి నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళ పట్టాలు మంజూరుచేయాలని డిఎంకె పార్టీ కన్వీనర్ ఎస్ఎంటి భాష డిమాండ్ చేసారు. పుదుచ్చేరి ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు వసతి సౌకర్యం కల్పిం చేందుకు ప్రైవేటు భూములను ఎక్వైరి చేసి పేదలకు పట్టాలు పంపిణీ చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న పేదలకు ఇళ్ళు మంజూరు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు. 1999 తరువాత యానాంలో ఇప్పటివరకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయలేదన్నారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు రెండు దఫాలు మంత్రి అయినప్పటికీ పేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. 1996లో సంభవించిన పెనుతుఫానులో ఇళ్ళు కూలిపోయిన నిరుపేదల కు పక్కాగృహ నిర్మిణానికి రూ. 35 వేలతో నిర్మించిన గృహాలు శిధిలమయి పోయాయని వారికి నూతన గృహ నిర్మాణానికి 2 లక్షల గృహ నిర్మాణ పథకంలో నిధులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీలకు 4 లక్షల గృహ నిర్మాణ పథకాన్ని అమలుచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. శిధిలమైన గృహాలు ఎప్పుడు కూలిపోతాయో తెలీయదన్నారు. ప్రభుత్వం డిసెంబర్‌లోగా ఇళ్ళపట్టాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలన్నారు.

# ధనదిబ్బ జోలికి వస్తే సహించేది లేదు

## –మహాధర్నాలో వామపక్ష నాయకులు

పిఠాపురం : తూర్పుగోదావరి జిల్లా కొడవలి గ్రామంలో గల ధనదిబ్బ కొండ జోలికి వస్తే సహించేది లేదని మహాధర్నాలో వామపక్ష నాయకులు హెచ్చరించారు. శుక్రవారం గొల్లప్రోలు తహశీల్దారు కార్యాలయం ఎదురుగా బాధితులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా సిపియం నాయకులు దువ్వా శేషుబాబ్జి మాట్లాడుతూ ధనదిబ్బ కొండపై క్వారీ నిర్వహించడానికి స్థానిక ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో కుట్ర జరిగిందన్నారు. అలాగే ఎన్నికల ముందు ఏడ్చి నెగ్గిన వర్మ తరువాత నియోజకవర్గంలో ఉన్న సన్న, చిన్నకారు రైతుల భూములు లాక్కొని ఏడ్పిస్తున్నారన్నారు. ఇందులో ఇప్పటికే సాగు చేసుకుంటున్న వందలాది మంది రైతులు మైనింగ్ నిర్వహిస్తున్న రోడ్డున పడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామ సర్పంచ్‌కు కూడా తెలియకుండా వర్మ తన అనుచరుల చేత క్వారీ అనుమతులు కోసం ధరఖాస్తు చేయించారంటే అధికారులచే వర్మ ఎంతటి దుర్మార్గం చేయిస్తున్నారో అర్థమౌతోంది. ఈ విషయంలో ఎలాంటి కేసులు పెట్టినా బయపడేది లేదని పేర్కొన్నారు. ఈ చర్యను ఆపకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే సిపిఐ నాయకులు మాట్లాడుతూ ధనకొండ అనేది భౌద్ధులు ఈ ప్రాంతంలో సంచరించేవారనే దానికి సజీవ సాక్ష్యాలున్నాయన్నారు. దీనిపై కేంద్ర పురావస్తు శాఖ భౌద్ధ నిర్మాణాలను వెలికితీస్తున్నారని అయితే అంతటి చరిత్ర మరియు కోట్లు విలువ చేసే ఖనిజ సంపదలు కరిగి ఈ ప్రాంతం కొండపై ఎమ్మెల్యే వర్మ కన్ను వేశారన్నారు. దాంతో బడా కార్పొరేట్ సంస్థలను రంగంలోకి దింపి మైనింగ్ కాంట్రాక్ట్‌ను చేజిక్కించుకునే పనిలో ఉన్నారన్నారు. ప్రజలకు కష్టాలు ఉంటే పట్టించుకోకుండా డబ్బులు ఎలా సంపాదించాలనే పనిలో వర్మ నిమగ్నమయ్యారు. సర్వే నెంబరు 133/1లో 370 మంది దళితులు, బలహీన వర్గాల రైతులు సాగుచేసుకుంటున్నారన్నారు. వీరికి తృణమో ఫలమో యిచ్చి బయటికి పంపించేందుకు ప్రభుత్వ పెద్దలతో వర్మ కార్యాచరణ రూపొందించారన్నారు. కొండపై నుంచి గుప్పెడు మట్టిని కూడా పట్టుకువెళ్ళలేరని, పట్టుకువెళ్ళే ప్రయత్నం చేస్తే దేనికైనా తెగిస్తామని హెచ్చరించారు. అంతముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే డౌన్‌డౌన్, కొడవలి ధనందిబ్బ కొండలను రక్షించాలంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో కూరాకుల సింహాచలం, ఐ.ద్వా. నాయకులు రమణి, మూర్తి, గణేశ్వరరావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియుకెలో వివిధ విభాగలకు డైరెక్టర్ల నియమకాలు







కాకినాడ : జెఎన్‌టియుకెలో గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ అదేశాల మేరకు ప్రస్తుతం యూనివర్శిటీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఇ-రీసోర్సెస్ డెవలప్‌మెంట్ & డిప్లాయ్‌మెంట్ (సిఓఇఇఆర్‌డిడి) డైరెక్టర్‌గా ప్రొ.కె.పూర్ణానందంను రెక్టార్ గాను, యుసిఇకె గణిత విభాగాధిపతిగా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.వి.రవీంద్రనాధ్‌ను లైబ్రరీ సైన్స్ & ఇడిసి డైరెక్టర్‌గాను, అలాగే లైబ్రరీ సైన్స్ & ఇడిసి డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.కె.బాబులును ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) డైరెక్టర్‌గా నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రొ.పూర్ణానందం 1992లో కాకినాడ జెఎన్‌టియు కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ బాధ్యతలను చేపట్టి 2009లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. అంతేగాక ప్రాజెక్ట్ ఇంజనీర్‌గా, చీఫ్ ఇంజనీర్‌గా, డైరెక్టర్ బిక్స్ & చీఫ్ ఇంజనీర్‌గా పలు పదవులను చేపట్టగా 2013 నుంచి ఇన్ఫర్మేషన్ & లైబ్రరీ సైన్సెస్ ప్రోగ్రాం డైరెక్టర్‌గా సేవలందించి ప్రస్తుతం సిఓఇఇఆర్‌డిడి డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

లైబ్రరీ సైన్స్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఇడిసి) డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ప్రొఫెసర్ డా.వి.రవీంద్రనాధ్ గణిత శాస్త్ర మరియు హెచ్ఎస్ఎస్ విభాగాధిపతిగా, గణిత శాస్త్ర బిఓఎస్ ఛైర్మన్‌గా సేవలందించారు. అంతేగాక 2013-16 వరకు జెఎన్‌టియుకె అడ్మిషన్స్ డైరెక్టర్‌గా సేవలందించారు.

ఐఎస్‌టి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.కె.బాబులు జెఎన్‌టియు అనంతపురంలో నాలుగేళ్లు అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందించి అనంతరం జెఎన్‌టియుకెకు బదిలీపై వచ్చి 2010లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొంది ఈసిఈ విభాగంలో సేవలం దిస్తున్నారు. ప్రొ.కె.బాబులు లైబ్రరీ సైన్స్ & ఇడిసి డైరెక్టర్‌గాను, ఈసిఈ విభాగాధిపతిగా, బిఓఎస్ మెంబర్‌గా, ఏసిఈ మరియు సిఈగా, నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. ఈయన రచించిన పలు ఆర్టికల్స్‌కు అవార్డులు లభించాయి. ఈ నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన వీరిని ఉపకులపతి, విశ్వవిద్యాలయాల అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు కలిసి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# చిత్రభాను

## గోవాలో చైతన్య-సమంతల పెళ్లి సందడి

### దగ్గుబాటి సురేష్‌బాబుతో సమంత డ్యాన్స్



కాబోయే పెళ్లికూతురు సమంత.. నాగచైతన్య మేనమామ దగ్గుబాటి సురేష్‌బాబుతో కలిసి డ్యాన్స్ చేశారు. పెళ్లి వేడుకలో భాగంగా వీరిద్దరూ కలిసి సందడి చేసిన ఫొటో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోంది. ముద్దుగుమ్మ సమంత లెహంగాలో మెరిసిపోతున్నారు. గోవాలో నిర్వహిస్తున్న ఈ పెళ్లికి గాయని చిన్మయి శ్రీపాద, ఆమె భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్, హాస్యనటుడు వెన్నెల కిశోర్, నటుడు అడివి శేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను చిన్మయి దంపతులు ట్విటర్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. మరికొన్ని ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం చె%తన్య, సమంతల వివాహం జరగబోతోంది. గోవాలో నిర్వహిస్తున్న ఈ పెళ్లితంతుకు కేవలం 100 మంది హాజరు కాబోతున్నారు. శుక్రవారం రాత్రి 11.52 గంటలకు హిందూ సంప్రదాయం ప్రకారం, శనివారం మధ్యాహ్నం క్రైస్తవ పద్ధతి ప్రకారం పెళ్లిని నిర్వహిస్తున్నట్లు సమాచారం. పెళ్లి తర్వాత హైదరాబాద్‌లో రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నారు. వీరిద్దరు పెళ్లిపీటలు ఎక్కబోతోన్న నేపథ్యంలో ట్విటర్‌లో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.









## మహేశ్‌కు మరో షాక్..




మురగదాస్ దర్శకత్వంలో వచ్చిన స్పైడర్ తర్వాత ప్రిన్స్ మహేశ్ బాబు పూర్తి స్థాయిలో ద ృష్టిపెట్టిన చిత్రం భరత్ అను నేను. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. స్పైడర్ తర్వాత కొద్ది రోజులు విరామం తీసుకొని షూటింగ్‌కు హాజరయ్యేందుకు మహేశ్ సిద్ధం అవుతున్నాడు. ఈ నేపథ్యంలో భరత్ అనే నేను చిత్రంలోని ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన ఫొటో ఒకటి లీక్ అయింది. ఈ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.

## సోలో ఫస్ట్ టాక్..



దక్షిణాది యువ సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ తాజా చిత్రం సోలో. శ్రుతీహాసన్, నేహ శర్మ, సాయి ధన్సిక హీరోయిన్లుగా నటించిన చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సైతాన్ చిత్రంతో దర్శకుడిగా మారిన బిజోయ్ నంబియార్ ఈ చిత్రానికి దర్శకుడు. నీరు, నిప్పు, గాలి, భూమి అనే అంశాల ఆధారంగా అల్లుకొన్న కథ ఇది.






## 'జై లవకుశ' వసూళ్ల దూకుడు..



టాక్ ఎలా ఉన్నా, సమీక్షకుల రివ్యూలను పట్టించుకోకుండా జై లవకుశ చిత్రం కలెక్షన్ల పరంగా దూసుకుపోతున్నది. జై పాత్రలో అదుతేమైన నటనను ప్రదర్శించిన ఎన్టీఆర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ చిత్రం నాన్ బాహుబలి రికార్డులను తిరగరాస్తున్నది. దసరా పండుగ బరిలో దూకిన ఈ చిత్రం తొలుత డివైడ్ టాక్ సంపాదించుకున్నా ఆ తర్వాత కలెక్షన్ల పరంగా పుంజుకుంటున్నది. జై లవకుశ చిత్రం విజయవంతంగా మూడోవారంలోకి ప్రవేశించింది. ఇప్పటికే సుమారు 130 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే రికార్డు కలెక్షన్లు సాధించిన జనతా గ్యారేజ్ వసూళ్లపై జై లవకుశ ద ృష్టిపెట్టింది. జనతా గ్యారేజ్ చిత్రం 134.8 కోట్లు వసూలు చేసిన సంగతి తెలిసిందే. జై లవకుశ చిత్రం మరో ఘనతను సాధించింది. జీఎస్టీ తర్వాత అత్యధిక వసూళ్లను సాధించిన చిత్రాల్లో జై లవకుశ ఒకటిగా నిలిచింది. జీఎస్టీ బిల్లు తర్వాత సుమారు 80 కోట్లు సాధించి నాన్ బాహుబలి రికార్డులను తుడిచిపెట్టింది. జై లవకుశ చిత్రం సాధించిన రెండు వారాల కలెక్షన్లు ట్రేడ్ అనలిస్టులను నివ్వెరపాటుకు గురిచేస్తున్నాయి.

తాజాగా లభ్యమవుతున్న రిపోర్టుల ప్రకారం జై లవకుశ చిత్రం నైజాంలో 16 కోట్లు, సీడెడ్‌లో 12 కోట్లు, ఉత్తరాంధ్రలో 7 కోట్లు, పశ్చిమ గోదావరి 4 కోట్లు, తూర్పు గోదావరిలో 6 కోట్లు, నెల్లూరులో 2.5 కోట్లు వసూలు చేసింది.

ఇక మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో జై లవకుశ కలెక్షన్లను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కలిపి చిత్రం గ్రాస్ 87 కోట్లు సాధించింది. కరా?టకలో 10 కోట్లు, అమెరికాలో 5 కోట్లు, ఇతర దేశాలలో 3 కోట్లు సాధించింది.

## తమిళ హీరో జైకు నాన్ బెయిలబుల్ వారెంట్



తమిళ హీరో జై చిక్కుల్లో పడ్డారు. చెన్నైలోని సైదాపేట్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం గురువారం ఆయనపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులో ఆయన గురువారం న్యాయమూర్తి ఎదుట హాజరుకావాల్సి ఉంది. అయితే జై రాకపోవడంతో తీవ్రంగా పరిగణించిన కోర్టు ఆయనపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.

సెప్టెంబరు 21న జై మద్యం మత్తులో కారు నడుపుతూ చెన్నైలోని అడ్యార్ ఫ్లై ఓవర్‌ను ఢీ కొట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయన్ని అరెస్టు చేయగా, బెయిలుపై విడుదలయ్యారు. డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసుకోవాలని... లేదంటే అక్టోబరు 5న కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని పోలీసులు ఆయనకు సూచించారు. కానీ జై కోర్టు ముందు హాజరు కాలేదు.

జర్నీ, రాజా రాణి చిత్రాలతో జై తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడే. జై, అంజలి జంటగా నటించిన బెలూన్ చిత్రాన్ని ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా తెలుగు ఫస్ట్‌లుక్‌ను గురువారం విడుదల చేశారు.




# ఎప్పటికీ సచిన్ తెండుల్కర్ ఒక్కడే..



దిల్లీ: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండుల్కర్‌తో టీమిండియా సారథి కోహ్లికి పోలిక ఏంటి అని ఆసీస్ మాజీ సారథి మైకెల్ కాస్ప్రొవిజ్ ప్రశ్నించాడు. ఎప్పటికీ సచిన్ తెండుల్కర్ ఒక్కడే అని.. అతని స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఆయన అన్నాడు.

సచిన్ భారత్‌కు ఎన్నో విజయాలు అందించాడు. కీలక సమయాల్లో జట్టును ఆదుకున్నాడు. అలాంటి సచిన్‌తో కోహ్లిని పోల్చడం సరికాదని మైకెల్ తెలిపారు.

భారత్-ఆసీస్ మధ్య శనివారం టీ20 సిరీస్ ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో మైకెల్ మీడియాతో మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల క్రితం షార్జాలో ఆసీస్-భారత్ మధ్య మ్యాచ్‌లో ఏమైందో అందరూ మరిచిపోయారా. బలమైన ఆసీస్ జట్టుపై భారత్ విజయం సాధించింది. ఇందుకు కారణం సచిన్. తొలుత బ్యాటింగ్ చేసిన మేము ఆ మ్యాచులో 272 పరుగులు చేశాం. అంత స్కోరు అంటే భారత్‌కు సవాలే. బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ తడబడింది. గంగూలీ వికెట్ కూడా కోల్పోడంతో మ్యాచ్ ఇక మా సొంతమే అనుకున్నాం. కానీ సచిన్ మాకు విజయాన్ని దూరం చేశారు. కీలక సమయంలో భారాన్ని తన భుజాలపై వేసుకుని 134 పరుగులతో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇప్పుడు చెప్పండి ఆ సమయంలో సచిన్ స్థానంలో కోహ్లి ఉంటే అలా ఆడగలిగేవాడో లేదో?. ఎప్పటికీ సచిన్ తెండుల్కర్ ఒక్కడే. అతడి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు.

కోహ్లి సారథిగా జట్టును ముందుండి నడిపిస్తున్నాడనడంలో ఎలాంటి సందేహం లేదు అని మైకెల్ వివరించాడు.

# అంతర్జాతీయ జానపద నృత్యోత్సవానికి ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు



విశాఖపట్నం: ఈ నెల 13వ తేదీ నుంచి మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో సృష్టి మల్టీ కల్చరల్ సెంటర్ (గురుగాం) నిర్వహిస్తునన 3వ ఇంటర్నేషనల్ ఎథినిక్ ఫోక్ ఫెస్టివల్-2017కు ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయినట్లు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నం స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సారథ్యంలో ఆరుగురు నృత్య కళాకారులతో హాజరవుతున్న ఈ బృందంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ సీతమ్మధారకు చెందిన పలకా రూపా తనిష్క, ఆర్‌హెచ్ టీనా, జి. డింపుల్, వి. నయినతలు చోటుచేసుకున్నారు. వీరు జర్నలిస్ట్, కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజ్ పట్నాయక్ నృత్య రీతులను సమకూర్చిన ఆంధ్రా సాంప్రదాయ నృత్యంతోపాటు ఒడిస్సా గిరిజన సాంప్రదాయ నంబల్‌పురి జానపద నృత్యంను ప్రదర్శిస్తారు. పోలాండ్, మెక్సికో, ఫ్రెంచ్ పోలినేషియా, ఇరాన్, ఇండోనేషియా, ఎకువాడల్, మొరాక్కో, ఫిలిప్పిన్స్, తునిషియా వంటి దేశాల నుంచి సుమారు 400 జానపద నృత్య కళాకారులు ఈ ఫెస్టివల్‌కు హాజరవుతున్నారు. భారతదేశం నుంచి విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్), ఒడిశ్శా, పంజాబ్, గుజరాత్, హర్యానాల నుంచి జానపద కళాబృందాలు హాజరవుతున్నాయి. న్యూఢిల్లీలోని సిరిఫోర్ట్ ఆడిటోరియం, ఎస్‌సియుఐ ఆడిటోరియంలో ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు అంతర్జాతీయ కళాబృందాలు వారి సాంప్రదాయ ప్రదర్శనలిస్తాయి. ఈ సందర్భంగా నెల 12, 13 తేదీల్లో ఇండియన్ ఫోక్ డాన్స్ కాన్సెప్ట్‌ను కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన బృందాలకు 25 వేల నగదు బహుమతితో పాటు 3వ ఇంటర్నేషనల్ ఎథినిక్ ఫోక్ ఫెస్టివల్‌లో ప్రదర్శనా అవకాశాన్ని కల్పిస్తారు. అలాగే అంతర్జాతీయ జానపద కళాకారులతో లెట్స్ డాన్స్ ఫర్ వరల్డ్‌పీస్ నినాదంతో రోడ్‌షో కూడా జరుగుతుంది. ప్రపంచ దేశాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ నృత్యోత్సవానికి తెలుగు మహిళ వాగ్దేవి కరుమూరి డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి పేర్కొన్నారు.

# శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల

తిరుమల : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను తితిదే విడుదల చేసింది. 2018 జనవరి నెలకు సంబంధించిన 50,879 ఆర్జిత సేవా టికెట్లను తితిదే వెబ్‌సైట్‌లో ఉంచారు. 6,744 సేవా టికెట్లను ఆన్‌లైన్ డిప్ విధానానికి కేటాయించారు.

ఇందులో సుప్రభాతం 4104, తోమాల 50, అర్చన 50, అష్టాదళ పాదపద్మారాధన సేవకు 240, నిజపాద దర్శనానికి 2300 సేవా టికెట్లు కేటాయించారు. సాధారణ పద్ధతిలో కల్యాణోత్సవానికి 10,125, వూంజల్‌సేవకు 2,700, వసంతోత్సవానికి 11,180, సహస్ర దీపాలంకరణ సేవకు 12,825, విశేషపూజ 1500 టికెట్లు అందుబాటులో ఉంచారు. డిప్ పద్ధతిలో ఉన్న టికెట్ల నమోదుకు వారం రోజులపాటు అవకాశం కల్పించారు.

# గీతంలో డిఎస్‌టి-సెర్బ్ నిపుణుల కమిటీ సమావేశాలు



సాగర్‌నగర్: భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కి అనుబంధంగా గల సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు (సెర్బ్) జాతీయ స్థాయి నిపుణుల కమిటీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దేశంలోని వివిధ పరిశోధనా కేంద్రాలు, విశ్వవిద్యాలయాలలో, ఐఐటిలు తదితర సంస్థలలో జరిగే రసాయన శాస్త్ర సంబంధ పరిశోధనా ప్రాజెక్టులను ఈ సమావేశాలలో నిపుణులు సమీక్షించనున్నారు. ఐఐటి-ఢిల్లీ సీనియర్ ప్రొఫెసర్ ఎ.రమణన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాలకు డిఎస్‌టి నిపుణుడు ఎస్.వి. ప్రసన్న పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారు. గీతం విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశాలలో పాల్గొనే నిపుణులకు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు స్వాగతం పలికారు. రసాయన శాస్త్ర రంగంలో పరిశోధనా ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి జరుగుతున్న ఈ సమావేశాలకు గీతం విశ్వవిద్యాలయం ఆతిధ్యం ఇవ్వటం యువ పరిశోధకులలో స్ఫూర్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి ఈ తరహా సమీక్షలు ఉపయోగపడతాయన్నారు. గీతం విశ్వవిద్యాలయం యుజిసి వ్యవహారాలు మరియు పరిశోధనా కార్యకలాపాల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో పరిశోధనలు దేశానికి కీలకమన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లలో జరుగుతున్న అధ్యయనాలను వివరించారు.

# అప్పుడు దాని విలువ తెలియలేదు: నెహ్రా



న్యూఢిల్లీ:ఆస్ట్రేలియాతో జరిగే మూడు ట్వంటీ 20 సిరీస్ లో భారత వెటరన్ పేసర్ ఆశిష్ నెహ్రాకు జట్టులో చోటు దక్కిన సంగతి తెలిసిందే. యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలకు అవకాశం ఇవ్వని సెలక్టర్లు.. ఆశిష్ నెహ్రాపై మాత్రం నమ్మకం ఉంచి అతన్ని ఎంపిక చేశారు. గత ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో నెహ్రా చివరిసారి కనిపించాడు. కాగా, చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన భారత జట్టులో ఆశిష్ నెహ్రాకు తొలుత చోటు కల్పించినా, మోకాలి గాయం కారణంగా దూరం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం నెహ్రా పూర్తి ఫిట్ నెస్ ను నిరూపించుకోవడంతో అతని జట్టులోకి రావడానికి మార్గం సుగుమం అయ్యింది.

# అర్జున్ టెండూల్కర్ అండర్-19కు ఎంపిక

## బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ సుశిక్షితుడే



ముంబై: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ముంబయి అండర్ 19 జట్టులో ఆడేందుకు రంగం సిద్ధమైంది. తాజాగా ముంబై ఆడే తొలి రెండు మ్యాచ్‌లకు గాను జట్టును రాజేశ్ పవార్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. అందులో అర్జున్ టెండూల్కర్ పేరును ఖరారు చేస్తూ సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ముంబై అండర్-19 జట్టుకు అగ్ని చోప్రాను కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ఇదిలా ఉంచితే, అర్జున్ టెండూల్కర్ జట్టులో చోటివ్వడంపై రాజేశ్ పవార్ స్పందించారు. గత కొంతకాలంగా అర్జున్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ముంబైలో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో అర్జున్ ఆకట్టుకున్నాడు. అటు బ్యాటింగ్ లోనూ ఇటు బౌలింగ్ లోనూ అర్జున్ సత్తాచాటాడు. అతన్ని బౌలింగ్ ఆల్ రౌండర్ గా పరిగణించే అండర్ 19 జట్టులో ఎంపిక చేశాం'అని రాజేశ్ పవార్ తెలిపారు. 2015-16 సీజన్ లో ముంబై అండర్ 16 జట్టుకు అర్జున్ ప్రాతినిధ్యం వహించాడు. మరొకవైపు గతేడాది 'బి' డివిజన్ క్రికెట్ టోర్నీల్లో కూడా అర్జున్ పాల్గొన్నాడు.

ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ కు వెళ్లిన అర్జున్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో శిక్షణ పొందాడు.

## ఇంటింటి నుండి చెత్త సేకరణలో

# రేగ్ పిక్కర్ల సేవలు వినియోగించండి



విశాఖపట్నం: జివియంసి పరిధిలో ఇంటింటి నుండి చెత్త సేకరణ కార్యక్రమంలో రేగ్ పిక్కర్స్ సేవలను వినియోగించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో శుక్రవారం రేగ్ పిక్కర్స్ సంక్షేమం, పునరావాసం గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రేగ్ పిక్కర్స్‌ను స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములను చేసి, వారి సేవలను ప్రయోగాత్మకంగా వినియోగించుకోవాలని అభిలషించారు. సుమారు 500 మంది రేగ్ పిక్కర్స్‌ను 250 బృందాలుగా డోర్-టు-డోర్ చెత్త సేకరణలో వినియోగించనున్నట్లు సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ పేర్కొన్నారు. యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీనివాసన్ మాట్లాడుతూ సుమారు 500 మంది రేగ్ పిక్కర్స్‌ను గుర్తించి నట్లు వివరించారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ద్వారా కూడా స్వచ్ఛ విశాఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి , సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యుసిడి పిడి డి.శ్రీనివాసన్ తదితరులు హాజరైనారు.

## అధునాతన సోయగాల వస్త్ర నిలయం

# లక్కీ షాపింగ్‌మాల్



- వస్త్రాలపై భారీ డిస్కౌంట్లు
- వినియోగదారుల ఆశీర్వచనమే లక్కీ పెట్టుబడి
- గాజువాకలో లక్కీ నూతన బ్రాంచి ప్రారంభం
- లక్కీ అధినేతలు రత్తయ్య, స్వామి

గాజువాక: కొత్తగాజువాక కూడలిలో శుక్రవారం వైభవంగా లక్కీషాపింగ్ మాల్ ప్రారంభమైంది. నిన్ను కోరే చిత్రం కథనాయికి నివేద థామస్‌తోపాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. ముందుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు, తూర్పు నియోజక ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ తనయుడు బండారు అప్పలనాయుడులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు గంటా, సినీనటి నివేద థామస్ మాట్లాడారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ గాజువాకలో నగరానికి దీటుగా వాణిజ్యసముదాయాలు ప్రారంభమవుతున్నాయని, అన్ని రంగాలలో విశాఖతో గాజువాక పోటీపడుతుండడం శుభసూచకమని అన్నారు. నివేద థామస్ మాట్లాడుతూ లక్కీ షాపింగ్‌మాల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, లక్కీషాపింగ్‌మాల్ సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నదని, వినియోగదారులు లక్కీషాపింగ్‌మాల్‌లో కొనుగోళ్ళు చేయాలని, మంచి ఆదరణ చూపాలని కోరారు. షాపింగ్ అధినేతలు రత్తయ్య, స్వామి మాట్లాడుతూ ఇదే గాజువాకలో 25సం.క్రితం చిన్న షాపుతో మొదలైన వస్త్రవ్యాపారం నేడు లక్కీ షాపింగ్‌మాల్ రూపంలో మళ్ళీ గాజువాకలో ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రధాన కారణం వినయోగదారుల ఆదరణ, ముఖ్యంగా గాజువాక ప్రజల దీవెనల వలన సాధ్యం అయ్యిందని తెలిపారు. గాజువాక షాపింగ్ మాల్‌తో కలిపి విశాఖలో మొత్తం నాలుగు షాపులలో వస్త్ర వ్యాపారాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ఖమ్మం, నిజమాబాద్, ఆదిలాబాద్, వరంగల్, చీరాల తదితర ప్రాంతాలలో భారీ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపింగ్‌మాల్ యాజమాన్యం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com